Rged N.o 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Es 1926

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడికాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

100273

సంపుటి 17 సంచిక 312 • హైదరాబాదు 10—10—1964 శనివారం • 4 పేజీలు 7 పైసలు

భారత పాక్ హోంమంత్రుల సమావేశం

నవంబరులో జరుగాలట

కరాచీ, అక్టో 9

నవంబరు నెలాఖరులో రావల్పిండిలో భారత - పాకిస్తాన్ హోం మంత్రుల ద్వితీయ సమావేశం జరుగడానికి తన దేశము అభిలషిస్తున్నదని పాకిస్తాన్ హోంమంత్రి హబీబుల్లాఖాన్ నేడు ఇక్కడ అన్నారు.

భారత్‌తో ముఖాముఖి సంప్రదింపులకు సిద్ధమేననిచైనా ప్రకటన!

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదిక పట్ల సుముఖత:

హాంకాంగ్, అక్టో 9

చైనా-భారత దేశాలు తమ మధ్యగల సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవడానికై ముఖాముఖి సంప్రదింపులు జరిగేందుకు కొలంబో రాజ్యాలు నిష్పాక్షిక మధ్యవర్తులుగా కావించిన ప్రయత్నాలపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూ పీపుల్స్ చైనా నేడొక ప్రకటన కావించినట్టు నవచైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికగా సరిహద్దు వివాదంపై భారతదేశంతో సంప్రదింపులు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నామని చైనా ప్రకటించినట్టు ఆ సంస్థ పేర్కొన్నది. ఎప్పుడయినాసరే, ఎక్కడయినాసరే ఇండియాతో చర్చలు ప్రారంభించడానికి చైనా సిద్ధమేనని ఆ ప్రభుత్వం జారీచేసిన అధికార ప్రకటనలో ప్రస్తావించబడినది.

అయితే, సరిహద్దు వివాదంపై భారత ప్రధాన మంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి కైరోలో ఇటీవలకావించిన ప్రకటనలపై ఈ ప్రకటన "విచారాన్ని" వ్యక్తపరిచినదని ఆ సంస్థ తెలుపుతున్నది.

చైనా, భారత దేశాలమధ్య ముఖాముఖి సంప్రదింపులు జరగడానికయి కొలంబో రాజ్యాలు నిష్పాక్షికంగా కావించే మధ్యవర్తిత్వపు ప్రయత్నాలను చైనా ప్రభుత్వమూ సదాహర్షిస్తుందని ఆ ప్రకటన పేర్కొన్నది.

చైనాకు వ్యతిరేకంగా ప్రచారము చేయడానికి కైరోలో జరిగిన అలీన రాజ్యాల సమావేశాన్ని భారత నాయకులు వేదికగా వాడుకోవడంపట్ల చైనా ప్రభుత్వము విచారాన్ని వెలిబుచ్చుతున్నదని ఆ ప్రకటన ప్రస్తావించినది.

చైనా యుద్ధ విరమణ కావించడం, సరిహద్దు ప్రాంతాలనుంచి సేనలను ఉపసంహరించడం కొలంబో ప్రతిపాదనలకు మించినవేనని ఆ ప్రకటన పేర్కొన్నది.

సంప్రదింపులు జరగకపోవడానికి బాధ్యత ఇండియాదేనట

"చైనా - భారత్ మధ్య ముఖాముఖి సంప్రదింపులకు ప్రాతిపదికగా కొలంబో రాజ్యాలను ఆమోదించినట్లు చైనా మొదటినుంచీ చెప్పినది. సంప్రదింపులు ఇంతవరకూ జరుగలేదంటే అందుకు బాధ్యత పూర్తిగా భారత దేశానిదే" అని అందులో పేర్కొనబడినది.

చైనా తీరుగా క్రమణ ఫలితాలను పొందగోరుతున్నదని భారతదేశాంగమంత్రి కావించిన ఆరోపణలను యీ ప్రకటన ఖండించినది.

భారత భూభాగాన్ని చైనా ఎన్నడూ ఆక్రమించ లేదట

"వాస్తవానికి, మక్ మోహన్ రేఖకు దక్షిణాన గల 90 వేల చదరపు కిలోమీటర్లకు పైగాఉన్న ప్రాంతాన్ని ఇండియా యింకనూ అక్రమంగా ఆక్రమించి ఉన్నది. భారత భూభాగానికి చెందిన ఒక్క అంగుళాన్ని కూడా చైనాఎన్నడూ ఆక్రమించుకోలేదు" అని ఆ ప్రకటనలో పేర్కొనబడినది.

కొలంబో ప్రతిపాదనలు "తీర్పు" కాదట

"పది ఏమైనప్పటికీ, ఎట్టి అంతర్జాతీయ వత్తిడికి చైనా ఎన్నడూ తలఒగ్గదు. అంతేకాకుండా, కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదించవలసిన "మధ్యవర్తి తీర్పు" వంటివిగా చైనా పరిగణించదు."

"సంప్రదింపులు జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిజంగా వాంఛిస్తే, కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికగా, ఎక్కడైనాసరే, ఎప్పుడయినాసరే భారత ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించడానికి చైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మరోసారి చైనా ప్రభుత్వం ప్రకటిస్తున్నది. లేనిచో, సంప్రదింపుల గురించి అడేపనిగా మాట్లాడడం నిష్ప్రయోజనం" అని ఈ ప్రకటనలో పేర్కొన్నది.

భారతఅధికార వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టో 9

యుద్ధ విరమణ ఏర్పాట్లకు అంగీకృత ప్రాతిపదికగా ఇండియా ఆమోదించిన విధంగా కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించే పక్షంలో అధికారులు సమావేశం కావచ్చునీ, అట్టి ఏర్పాట్లను అమలుపరచడానికి చర్యలు గైకొన వచ్చునని భారత విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి వేదిక్కడ అన్నారు.

చైనా-భారత సరిహద్దు వివాదంపై చైనా ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనపై ఆయన వ్యాఖ్యానిస్తూ పై విధముగా అన్నారు.

కొలంబో ప్రతిపాదనలు సిఫారసు చేసినట్లుగా ఉభయ దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించిన ప్రధాన వివాదాలను పరస్పరము చర్చించుకోవచ్చని ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్య నెలకొన్న "అప్రకటిత యుద్ధ స్థితి" ని పరిష్కరించడానికి గాను ఉభయ వర్గాలూ కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడము అంగీకృత యుద్ధ విరమణ ఏర్పాట్లు నెలకొనడానికి దోహద పడుతుందని ఆయన అన్నారు.

చైనా ఏకపక్ష యుద్ధవిరమణగా చెప్పబడుతున్న చర్య, సేనల ఉపసంహరణ, తత్సంబంధమైన వివిధ షరతులు భారత-చైనా మధ్య అంగీకృత యుద్ధ విరమణ ఏర్పాటుకు తావు కల్గడం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

చైనా గైకొన్న సైనిక చర్య ప్రాతిపదికగా ఇండియాను ఆదేశించడానికి చైనా విధిస్తున్న యుద్ధవిరమణ షరతులను ఆమోదించడానికిఇండియా నిరాకరించినది.

ముఖాముఖి సంభాషణలు, చర్చల ద్వారా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోదలిస్తే కొలంబో ప్రతిపాదనలు ఆమోదించడం తొలి చర్య అని అన్నారాయన.

శాంతియుత పద్ధతులద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలన్న విధానానికి అనుగుణ్యంగా ఇండియా ఆ చర్య గైకొన్నదని ఆయన అన్నారు.

కొలంబో ప్రతిపాదనల తిరస్కృతినే చైనా తన ప్రకటనలో పునః ప్రకటించినదని ఆయనఅన్నారు. శాంతియుత పరిష్కార విధానాన్ని చైనా కోరడం లేదన్నది విస్పష్టమైనదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై ముందు షరతులు లేకుండా సంప్రదింపులకు దిగాలని చైనా పదే పదే చెప్పడం, తాను ఆదేశించే షరతులకు అనుగుణ్యంగా యుద్ధవిరమణ ఏర్పాట్లను సంప్రదించుకోవాలనే చైనా కోరుతున్నది. ఇది కొలంబో ప్రతిపాదనలకు ప్రత్యక్ష తిరస్కృతి అని పేర్కొన్నారు.

నేడే పి. వి. జి. రాక

చండీగఢ్, అక్టో 9

ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు రేపు ఉదయము ఛార్టర్డ్ విమానంలో హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

వరద బాధితులకు సహాయం

హైదరాబాద్, అక్టో 9

వరదబాధితులకుసహాయంచేకూర్చే నిమిత్తం, లోగడ మంజూరు చేసిన మొత్తాలతో పాటుగా ప్రభుత్వము కృష్ణా గుంటూరు, పశ్చిమగోదావరి; మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లకు దిగువ పేర్కొన్న మొత్తాలను కూడా లభింపజేసింది:-కృష్ణా-రు. 1,00,000 గుంటూరు-రూ. 1,50 000, పశ్చిమ గోదావరి-రూ. 75,000, మహబూబ్ నగర్-రూ. 75,000.

వరద బాధితుల సహాయార్థం ముకుందదాస్ మోహన్‌లాల్ మలానీ రు 501 విరాళాన్ని ఇచ్చారు.

2న్నర లక్షల మంది జాతీయ విద్యార్థి సైనికదళ సభ్యులకు శిక్షణ శిబిరాలు

న్యూఢిల్లీ, అక్టో 9

ఈ సంవత్సరం దసరా, దీపావళి పండుగ సెలవులలో నిర్వహింపబడుతున్న శిక్షణ శిబిరాలకు దేశములో వివిధ ప్రాంతాల నుంచి దాదాపు రెండున్నర లక్షల మంది జాతీయ విద్యార్థి సైనిక దళాలకు చెందిన బాలబాలికలు హాజరవుతారు.

వీరిలో పాఠశాలా విద్యార్థుల నిమిత్తం ఏర్పాటైన సహాయక దళ సభ్యులు కూడా ఉంటారు. వీరిలో చాలామందికి ఇలాంటి శిక్షణ శిబిరాలకుహాజరుకావడముఇదే మొదటిసారి.

సమష్టి శిక్షణ గరిపే నిమిత్తం ఈ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతోంది. ఈ శిక్షణలో వీరికి మంచి క్రమశిక్షణ. నాయకత్వపు లక్షణాలు సచ్ఛీలము అలవర్చడానికి ఉద్దేశించిన కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు.

సాగర్ డాం నిర్మాణపు పని పునః ప్రారంభం:

కొద్దిరోజుల్లోనే మామూలు పనివేగం పునరుద్ధరణకు ఏర్పాట్లు: డాంపని 70శాతం, కాల్వల పని 40 శాతం యింతవరకు పూర్తి అయినట్టు శ్రీ జి. ఏ. నరసింహారావు వెల్లడి

హైదరాబాదు, అక్టోబరు 9

వరదల కారణముగా విజయపురి వంతెన విధ్వంసమైన ఫలితంగా సెప్టెంబరు 60వ తేదీన నిలిపి వేయబడిన నాగార్జున సాగరు డాం నిర్మాణపు పని అక్టోబరు 15వ తేదీన పునః ప్రారంభించబడినదని నాగార్జున సాగరు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ జి. ఏ. నరసింహారావు నేడిక్కడ ప్రకటించారు.

మామూలు జరిగే పనివేగంలో ఇప్పుడు జరుగుతున్న పని దాదాపు 50శాతం మేరకు జరుగుతుందనీ, డాం స్థలివద్దగల పరికరాలు పనిచేయడానికి గాను విద్యుచ్ఛక్తి లభ్యంకావడంతో నాలుగురోజులలోనే,మామూలు జరిగే పనివేగం పునరుద్ధరించ బడుతుందని శ్రీ నర్సింహారావు ఇక్కడ విలేఖరులకు తెలియ చేశారు-

మొత్తం 40 వేల కార్మికులకు పని కల్పిస్తూ కుడి, ఎడమ వైపున గల ఒడ్డువైపని కొనసాగడానికిగాను ఏర్పాట్లు చేయబడినాయని ఆయన అన్నారు.

డాం స్థలంవద్ద నల్లరాయి, ఉశికె నిల్వలు ఎడమ ఒడ్డువైపా, సిమెంటు నిల్వలు కుడివైపునా ఉన్నాయి. కుడి బ్యాంకువైపన కొత్తగా నల్లరాయి మరియు ఉశికె నిల్వలుగల ప్రాంతాలు కనుగొనబడినాయనీ, ఎడమబ్యాంకుకు సిమెంటు సరఫరా చేయడానికి శంకాద, విజయవాడ, మంగళగిరి నుండి రోడ్డుద్వారా యేర్పాట్లు చేయబడినాయని శ్రీ నరసింహారావు తెలియ చేశారు.

మనుష్యులను, సామానును పడవలో నదిని దాటించడానికిగాను రెండు సైనిక మోటారు బోట్లు యిదివరకే పొందబడినవి. రెండు స్టీమర్లు కూడా పొందడానికి ప్రయత్నంజరుగుతున్నది. డిసెంబరువరకూ ఈ ఏర్పాటు కొనసాగుతుందనీ, అప్పటికల్లా నదిలో నీటిస్థాయి తగ్గుతుందని శ్రీ నరసింహారావు అన్నారు.

నదిపై రోడ్డు మార్గాలు పునరుద్ధరించడానికిగాను వంతెనయొక్క మిగతా భాగానికి మరియు ఈ బ్యాంకు మధ్యన అప్పటికల్లా ఒక ఎర్త్ బాండ్ ఏర్పాటు చేయబడుతుందని ఆయన అన్నారు.

రానున్న వరదల ఋతువు (జూను 1965) ప్రారంభమయ్యేవరకూ ఈ ఏర్పాటు ఉపయోగపడుతుందనీ, అప్పటివరకూ ఎడమబ్యాంకుకావలసిన సిమెంటు, కుడి కాల్వకు వలసిన ఉశికె నిల్వలు వాహనాల ద్వారా చేరవేయబడుతాయనీ అన్నారు.

ఇన్స్పెక్షన్ గ్యాలరీలో అమర్చబడిన పైపుల ద్వారా అవతలవైపు నుండి ఎడమ బ్యాంకుకు సిమెంటును "పంపింగ్" చేయడానికి కూడా ఏర్పాట్లు చేయబడుతున్నాయని అన్నారు.

కుడి, ఎడమఒడ్డుల మధ్య వైర్‌లెస్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేయబడినదనీ, ఎడమ బ్యాంకు మరియు రాష్ట్ర రాజధానికి మధ్య నేరుగా టెలిఫోన్ కనెక్షనులు నెలకొల్పబడుతున్నాయని శ్రీ నరసింహారావు అన్నారు.

సత్వరమే గైకొన్న ఈ చర్యల ఫలితంగా డాంస్థలివద్ద మామూలుపని పునరుద్ధరించడమే కాకుండా, కొద్దిరోజులలోనే నిర్మాణపుపనిలో జరిగిన తగ్గుదల త్వరలో భర్తీ అగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపర్చారు. డాం నిర్మాణం పూర్తి కావడానికి నిర్దేశించుకున్న తేదీకే కట్టుబడి ఉండనున్నట్టు ఆయన తెలియజేశారు.

సత్వరమే వర్తమాన సంవత్సరానికి కేంద్రం నుండి 4 కోట్లు, వచ్చే సంవత్సరానికి 9 కోట్ల ఆర్థిక సహాయంలభిస్తే, లోగడ నిర్దేశించుకున్న కార్యక్రమాన్ని సారం 1966 నాటికి 5.79 లక్షల ఎకరాలను సాగునీటి క్రిందికి తీసుకరావడానికై ఈ సహాయం సమకూర్చబడుతుందని ఆయన అన్నారు.

ఇంతవరకు డాం పైన 70 శాతం పని, కాల్వలపై 40 శాతం పనిపూర్తి చేయబడినది.

కేంద్రంనుండి అదనపు సహాయం

1964-65 లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనిని శీఘ్రతరంచేసేనిమిత్తం అదనపు సహాయాన్ని సమకూర్చడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు పొందినట్లు తెలుస్తున్నది.

చతుర్థ ప్రణాళిక, ప్రథమ, రెండవ సంవత్సరంలో ఈ ప్రాజెక్టు క్రింద 5.79 లక్షల ఎకరాలను సాగుబడి క్రిందికి తీసుకరావడానికై ఈ సహాయం సమకూర్చబడ్డట్టు పేర్కొనబడు[illegible]

[illegible] సంవత్సరానికి రాష్ట్ర పంచవర్ష ప్రణాళికవధ కాలకుఇదివరకు ఆమోదించిన సహాయానికిఎక్కువగానే ఈ సహాయం ఉందని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

ప్రస్తుతం కేటాయించబడినట్టి పదికోట్ల రూపాయలకు పైగా జరుగనున్న అదనపు వ్యయానికే ఈ సహాయం ఉద్దేశించబడినది. అందువల్ల 1964-65 సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడివ్యయం హెచ్చింపబడుతుంది. కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మామూలు విధంగానే ఈ సహాయాన్ని అందజేస్తుంది.

1965-66 వార్షిక ప్రణాళికకు రాష్ట్ర ప్రభుత్వపు ప్రతిపాదనలతో పాటు 1965-66 సంవత్సరానికి కావలసిన అవసరాలు పరిశీలింపబడుతాయని పేర్కొనబడినది.

....—

న్యూఢిల్లీ, అక్టో 9

సైనిక విభాగంలో వైద్య శాఖకు డైరెక్టరుగా వున్న మేజర్ జనరల్ టి. ఆర్. పద్మా, సాయుధ బలాల వైద్యశాఖ డైరెక్టర్ జనరల్‌గా, లెఫ్టినెంట్ జనరల్ హోదాలో, రేపు పదవీ స్వీకారం చేస్తారు.

హుజూరునగర్ లో 300 ఇళ్లు ధ్వంసం: పంటలకు భారీ నష్టం

హైదరాబాదు, అక్టో 9

నల్లగొండ జిల్లాలోని హుజూరునగరు తాలూకాలో సంభవించిన భారీవర్షాలు, వరదల కారణంగా దాదాపు 820 ఇళ్ళు ధ్వంసమయినాయనీ దాదాపు 12 చెరువులకు గండుపడిన కారణంగా వరిపంటకు, మొక్కజొన్న పంటలకు విపరీతమయిన నష్టం సంభవించినదని శాసనసభ్యుడు శ్రీ ఏ. వాసుదేవరావు తెలుపుతున్నారు.

వర్తకులవద్ద, రైతులవద్ద ఆహార ధాన్యాల నిల్వలు భారీగావడంతో హుజూరునగరు తాలూకాలో ఆహార పరిస్థితి[illegible]వంగా ఉందనీ,హుజూరునగరు, కోసాడ, జేతవోలు పట్టణములోనే కొద్ద మంది వర్తకులు పట్టణములోనే కొద్ద ధరల దుకాణాలున్నాయనీ, వాటిలో కూడా నిల్వలు లేనందున పేద, మధ్యతరగతి కుటుంబాలకు తిండి గింజలు కరువైనవని శ్రీ వాసుదేవరావు తెలిపారు.

ప్రతిరోజూ తాలూకాలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు హుజూరునగరు తహసిల్దారు కార్యాలయానికి తండోపతండాలుగా వస్తున్నారనీ, తానీ నిరాశా నిస్పృహలతో తిరుగుముఖం పట్టువారని శ్రీ రావు తెలిపారు.

ఈ పరిస్థితిని తాము జిల్లాకలెక్టరుకు తెలిపామనీ, సత్వరమే నివారణ చర్యలుగైకొనబడనున్నాయన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

....—

పిసోల్‌కరు టోకియో పయనం

హైదరాబాదు, అక్టోబరు 9

హైదరాబాదు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, అఖిలభారత రేటు పద్ధతి కుస్తీ సంఘం కార్యదర్శి డా॥ ఎస్-ఎ- పిసోల్‌కరు ఓలింపిక్ ఆటల పోటీలలో భారతీయ క్రీడాకారుల ప్రదర్శనలను గమనించుటకయి నిన్న ఇక్కడ నుండి బయలుదేరిటోకియోకు వెళ్లారు.

శ్రీ విద్యాశాఖ తరపున వెళ్తున్న డా॥ పిసోల్‌కరు తను తిరిగివచ్చిన తర్వాత తమ సంఘంనకు నివేదిక సమర్పించగరుకి

....—

పుట్‌బాలు సంస్థనుండి దక్షిణాఫ్రికా వెలి

టోకియో, అక్టోబరు 9

అంతర్జాతీయ పుట్‌బాల్ ఫెడరేషన్ నుండి దక్షిణాఫ్రికా జాతి జాతి విచక్షణ విధానము పట్ల నిరసనగా బహిష్కరింపబడినది.

నిన్న ఇక్కడ జరిగిన ఫెడరేషను సమావేశములో దక్షిణాఫ్రికాను బహిష్కరించుటకు సమైక్య అరబ్ రిపబ్లిక్కుచేసిన ప్రతిపాదనను ఘనా, ఇథియోపియా బలపర్చాయి-

....—

తెలంగాణ ప్రాంతపు ప్రాథమికోపాధ్యాయుల సెలవులు

హైదరాబాద్, అక్టో 9

జిల్లా విద్యాధికారి డైరెక్టర్ ద్వారా వచ్చిన సెలవుల ఉత్తర్వును నగరంలోని అన్ని పాఠశాలలకు పంపడం జరిగినది. అది కేవలము సెకండరీ పాఠశాలలకు వర్తించుటచే, హైదరాబాదునగర శాఖ కార్యదర్శి శ్రీ యస్. వెంకటేశ్వరరావు డైరెక్టరును కలిసి గత సంవత్సరము వలెనే ఔటు వంటి తగ్గింపు ప్రాథమిక పాఠశాలలకు కలుగకుండా మామూలు పద్ధతిలో మండువటుల 9-10-64నాడు ప్రత్యేక ఉత్తర్వు ద్వారా విద్యాశాఖాధికారులకు ఉత్తర్వు చేయించనైనది. గత సంవత్సరముకలెనే సెలవులు ప్రాథమిక పాఠశాలలకు వర్తించును.

దాంపత్య సౌఖ్యంకోసం శిశుహత్యకు పాల్పడినవైనం

(గోలకొండ పత్రిక విలేఖరి)

భువనగిరి, అక్టో 9

భువనగిరి తాలూకాలోనిరాఘవాపురం గ్రామనివాసి చాకలిబుచ్చయ్య (సుమారు 40 ఏళ్ళు), రాయగిరి గ్రామానికి చెందిన సత్తమ్మ (35ఏళ్లు) అను స్త్రీని రెండవ వివాహం చేసుకున్నప్పుడు ఆమెకు ఒక సంవత్సరం శిశువు ఉండినది. సత్తమ్మ తన కు మొదటి భర్తవల్ల కలిగిన ఆశిశువుతో పాటు, రెండవ భర్తతో కాపురము చేయడానికివచ్చి దాదాపు 11 మాసాలు అగుచున్నది. అట్టి శిశువు తన దాంపత్య సౌఖ్యానికి అడ్డువచ్చుచున్నాడని సదరు బుచ్చయ్య మనసులో పెట్టుకొనిఉక్రోశంతో, 7-10-64 నాడు ఆ శిశువు గొంతుక పిసికిహత్య చేశాడు. రాఘవపురంలో ఈ దారుణ సంఘటన జరిగినది.

బీబీనగర్ పోలీసుఔటు ఈ వార్త అందగానే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆ హత్యా స్థలికివెళ్ళి పంచనామాచేసి, శవ పరీక్షకై భువనగిరి ఆసుపత్రికి మృతదేహాన్ని పంపించారు. బుచ్చయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

బస్సు రూట్ల జాతీయకరణ

అభినందనకు కృతజ్ఞతలు

గుంటూరు జిల్లాలో బస్సురూట్ల జాతీయకరణలో అప్పటి రవాణా మంత్రి శ్రీ యస్. బి. పి పట్టాభిరామారావుగారు పాటించిన వ్యవహరించారన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయాన్ని ధృవపరుస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చినందులకు హితులనుండి శ్రేయోభిలాషుల నుండి శ్రీ సత్యనారాయణ ట్రాన్స్‌పోర్టు (ప్రై. లిమిటెడ్ గుంటూరువారికి అనేకాభినందన లేఖలు, టెలిగ్రాములు చేరాయి. ఒక్కొక్కరికీ వ్రాయడం అసాధ్యమవుతున్నదని తెలుపుకుంటూ ఇందుమూలంగా వారందరికీ మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. కోరినవారికి ధృవపరిచిన ప్రతులు అందిన వెంటనే సుప్రీంకోర్టు తీర్పు పైకోట్టయిల్లు ప్రతులు పంపగలము.

తుమ్మల రామకోటయ్య
మేనేజింగ్ డైరెక్టర్
(శ్రీ సత్యనారాయణ ట్రాన్స్‌పోర్టు (ప్రై. లి. గుంటూరు.)

క్రీడాకేళి:-

మొయినుద్దౌలాగోల్డ్‌కప్ క్రికెట్ టోర్నమెంటు వాయిదా

హైదరాబాదు, అక్టోబరు 9

మొయినుదౌలా గోల్డుకప్ క్రికెట్ టోర్నమెంటు ఇక్కడ జనవరి 15వ తేదీనుండి ప్రారంభమవగలదు-

నవంబరులో జరగవలసిన ఈటోర్నమెంటును బయటి నగరాలనుండివచ్చే జట్లు తమ ఇతర కార్యక్రమాలు ముగించుకొనుట వీలుగాజనవరినెలకు వాయిదావేయుటకు నిన్న సాయంత్రమిక్కడ సమావేశమైన హైదరాబాదు క్రికెట్ అసోసియేషను నిశ్చయించినది-

అధునాతన ఆకర్షణీయ దుస్తులు

రానున్న పండుగలకు అందమైన డిజైనులు, అధునాతన స్టయిల్‌లోగల బుష్‌షర్ట్స్, పుల్‌షర్ట్స్, ప్యాంట్స్, బాబాసూట్స్, ఫ్రాక్స్ కొనండి



* టెరిలిన్ * నూలు మరియు * సిల్కులలో ప్రముఖ మిల్స్‌యొక్క వస్త్రము నుండి

రామ్ డ్రెసెస్ చే

తయారు చేయబడినవి.

మీ పట్టణంలో సమీపమునగల రెడీమేడ్ డీలర్‌ను సంప్రదించండి

షో రూమ్స్

సుల్తాన్ బజార్ క్రాస్ హైదరాబాద్ 652, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

తయారు చేయువారు: ఎస్. బి. రామ్ అండ్ కంపెనీ హైదరాబాద్-20.

హఠాత్తుగా 20లక్షలకు పెరిగిన జనాభా

హైదరాబాదు, అక్టో 9
హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల జనాభా దాదాపు 15 లక్షల వరకుంటుంది. పంచదారా, గోధుమ, బియ్యం పంపకాని కై నగర ప్రజలకు గుర్తింపు కార్డుల ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకునేసరికి హఠాత్తుగా 20 లక్షలవరకు హఠాత్తుగా పెరిగిందని నిన్న ఏలూరాబాద్‌లో రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి చమత్కరించారు.
బీదతనం ఆర్థికదుస్థితిలాంటి వీళ్ళకారణాలవల్ల కైతేనేం సమాజంలో అవినీతి పేరు కొనిపోయిందని నిర్మూలనకు ప్రజలు అధికారులు కృషి చేయాలని కోరారు [మా బి]

వ్యభిచారిణులకు ఎనిమిదివారాల జైలు

జరిమానాలద్వారా రు. 180 వసూలు
(గోలకొండపత్రిక విలేఖరి)
విజయవాడ, అక్టో 9
విజయవాడలో వ్యభిచార వేరాలు చాలావరకు తగ్గుతున్నాయి. అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. శరణ్యన్, సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ సింగరాజు. సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీయుతులు రషీదు, వి. కృష్ణారావు, సిద్ధప్పనాయుడు, వ్యభిచార గృహాలపైనా, జూదగృహాలపైనా దాడులు జరిపి తెచ్చి మెజిస్ట్రేటు కోర్టులలో నేరస్థులపై ప్రాసిక్యూషన్ కేసులు పెడుతున్నారు.
గత సోమ, మంగళవారాలలో కొత్తశక్తిజాన్మృతి 290 సెక్షన్ కింద 13 మంది వ్యభిచారిణులకు ఎనిమిదివారాలు కఠినశిక్షవిధిస్తూ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేటు పిపైడింగ్ మెజిస్ట్రేటు శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య తీర్పుచెప్పారు.
సినిమాహాలులో పొగ త్రాగిన 20 మందికి అయిన జరిమానాలు విధించారు. రోడ్లపై అల్లరిచేసే రౌడీలకు ఇద్దరికి జైలుగువారాలు, 31 మందికి అధికజరిమానాలు విధించారు.
మొత్తము రూ 1,361,00 లు జరిమానాలు వసూలు అయింది.

హోటల్ పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

మనదేశంలో హోటళ్ళ అభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్పొరేషన్, రిజర్వుబ్యాంకులవంటి సంస్థలు ఎంతగానో తోడ్పడగలవని, గుర్తింపబడిన హోటళ్ళు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని రిజర్వుబ్యాంకు డైరెక్టరు శ్రీ మద్దిసుదర్శనం అన్నాడు.
హోటల్ దుర్గాభవన్ దశమ వార్షికోత్సవసభలో ప్రసంగిస్తూ దేశములోని హోటళ్ళు విదేశీ యాత్రికులను ఆకర్షించడానికి కృషిచేయాలని ఆయన అన్నారు.
శ్రీ కె. వి. గోపాలరావు స్వాగతము చెప్పారు.
శ్రీ కె. వెంకటేశ్వరన్, పి.వి. సుబ్బారావు, ఎం. వి. గోపాలకృష్ణరావు ప్రభృతులు ప్రసంగించారు.
శ్రీ ఆర్. వి. కృష్ణన్ అభినందనలు తెలిపారు.

ఆటోమేటిక్ ఆయుధాలకు మందుగుండు సామగ్రి

15వ కొత్త ఫ్యాక్టరికి రక్షణ మంత్రి శ్రీకారంభోత్సవం
న్యూఢిల్లీ, అక్టోబరు 9
వరల్ గోవాన్‌లో కొత్తగా నెలకొల్పబడిన చిన్నరకం ఆయుధాల మందుగుండు ఫ్యాక్టరికి రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఈ నెల 16వ తేదీన శ్రీకారంభోత్సవం జరుపుతారు. కేవలం 7.62 మిల్లిమీటర్ల తుపాకి గుండ్లు తయారుచేసే ఫ్యాక్టరీలో ఇది మొట్టమొదటిది. రక్షణ ప్రణాళికలో చేరిన కొత్త మందుగుండు సామగ్రుల ఫ్యాక్టరీలో కూడా ఇదే మొట్టమొదటిది.
ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన ప్రధానమైన యంత్రసాధన సామగ్రులను అమెరికా సరఫరా చేసింది. సరిగ్గా ఎనిమిది నెలల్లో భారతీయ ఇంజనీర్లే ఈ ఫ్యాక్టరీని నిర్మించడం జరిగింది.
ఇషాపూర్ రైఫిళ్ళు అని వ్యవహరించే ఈ కొత్తతరహా 7.62 మిల్లిమీటర్ల పెమీ ఆటోమేటికు ఆయుధాలు బాగా వాడకంలోకి రావడంతో 7.62 మిల్లిమీటర్ల తుపాకి గుండ్లకు గిరాకీ పెరిగింది.

ఖమ్మం మున్సిపాలిటీ

ఖమ్మం, అక్టోబరు 9
ఖమ్మంమున్సిపాలిటీకి చైర్‌మెన్‌గా శ్రీయజ్ఞనారాయణ వైస్‌చైర్‌మెన్‌గా పాపారావు గారలు ఎన్నికయ్యారు. ఖమ్మం సబ్‌కలెక్టర్ ఈఎన్నికల జరిపించారు.

బాంధవక్రోధినామసంవత్సరము ఆశ్వయుజశుక్లపంచమి రా 8-55 అనూరాధ 12-8 రాత్రి 6-51 మొ: 8-39 వరకు
(శాలివాహన శకము: 18-7-1886)
10-10-1964 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35250

10 అక్టోబర్ 1964
శనివారము

భిక్షుక వృత్తి నిర్మూలన

—×—

రెండు రోజులక్రిందట హైదరాబాద్ నగరములో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు బాలభిక్షుక వృత్తి నిర్మూలించడానికి ఉద్దేశించిన ఒక పథకమును ప్రారంభించినారు. ఈపథకము ప్రకారము బాలభిక్షుకులు వీధుల నుండి తొలగించబడి శిక్షణాలయములో చేర్చబడగలరు; మొన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ప్రారంభించిన పథకము ప్రకారము మల్లేపల్లిలోని శిక్షణాలయములో ముప్పదిమంది బాల భిక్షుకులు చేర్చుకొనబడినారు; వీరికి చేతిపనులు మొదలయినవానిలో శిక్షణయిస్తాయబడగలదు. బాలభిక్షుక వృత్తిని నిర్మూలించడానికి ఉద్దేశించబడిన యీపథకానికి అయ్యే ఖర్చులో సగభాగము కేంద్రప్రభుత్వము భరించగలదు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో యీ పథకము మొదటి దశను అమలు జరుపడానికి 19-4-1965 వ సంవత్సరము కొరకు మనరాష్ట్రప్రభుత్వము తొంబది వేల రూపాయలను కేటాయించినది. మొత్తముమీద భిక్షుక వృత్తి నిర్మూలన నిమిత్తము చిన్న యెత్తున అయినప్పటికి కొంతవని ప్రారంభము కావడము సంతోషకరమైన సంగతి; యీవిషయములో యిందుకు సంబంధించినవారిని అభినందించక తప్పదు.
అయితే మనరాష్ట్రములోని భిక్షుక సమస్యను పరిష్కరించడానికి యింకను పెద్దయెత్తున పటిష్టమైన చర్యలను తీసుకొనవలసియున్నది; నిజానికి మన రాష్ట్రములో విశేషించి హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో భిక్షుకవృత్తిసమస్య చాలా క్లిష్టముగా తయారయినది. ఇంతకుముందు మేమువలు పర్యాయాలు హైదరాబాద్ నగరవీధులను గుర్రించి ప్రయాణపడు భిక్షుకుల విషయాన్ని గూడా ప్రస్తావించియున్నాము. హైదరాబాదు, సికింద్రాబాద్ నగరాలకు బిచ్చగాళ్లు అందులోను ప్రత్యేకించి రోగగ్రస్థులయిన బిచ్చగాళ్లు ఒక పెద్ద సమస్యగా తయారయినారన్న విషయము అందరికిని తెలిసినదే. జంటనగరాలలో యెక్కడికి యేపోయినాకి వెళ్ళినా మనకు భిక్షుకులు కనుపించగలరు. జంటనగరాలలోని వీధులలో, చౌరస్తాలలో, దుకాణాలదగ్గర, హోటళ్ల యెదుట, కూరగాయల దుకాణాలదగ్గర, బస్సుస్టాండులలో పలరైల్వేస్టేషన్‌లలో యిక్కడా అక్కడా అనకుండా ప్రతివొక చోట బిచ్చగాళ్ల బెడద మనకు యెదురుకాగలదు. హైదరాబాద్ సికింద్రాబాదు నగరాలలోని బిచ్చగాళ్లలో కుష్ఠువ్యాధి గ్రస్తులు చాలామంది; కుష్ఠురోగులయినవారు యథేచ్ఛగా వీధులలో తిరుగడమువలన ప్రజల ఆరోగ్యానికి, ఆరోగ్యకర వాతావరణానికి భంగముకలుగగలదు. కుష్ఠురోగులయిన బిచ్చగాళ్లను వెంటనే కుష్ఠువ్యాధి నిర్మూలన కేంద్రాలకు తరలించవలెనని మేము రాష్ట్రప్రభుత్వానికి, పురపాలక సంఘము అధికారులకు యెన్నోసార్లు సూచించినాము. కాని యింతవరకు భిక్షుకవృత్తి నిర్మూలన కొరకుగాని, కుష్ఠువ్యాధి గ్రస్తులయినబిచ్చగాళ్లను తొలగించడానికిగానివటిష్టమైన సమగ్రమైన యెత్తుకార్యక్రమం చేపట్టకపోవడం విస్మయకరమైన విషయము.
మొన్న హైదరాబాదు నగరములో బాలభిక్షుకవృత్తి నిర్మూలనకొరకు ఉద్దేశించిన పథకానికి ప్రారంభోత్సవము జరుపుచు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు భిక్షుకవృత్తి నిర్మూలన విషయములో యిప్పటికే ఘోరాలా అలస్యము జరిగినదని అన్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు యిప్పటికే యీవిషయములో చాలాఆలస్యము జరిగినది. మదరాసులోభిక్షుకవృత్తి నిషేధించబడినది; అందువలన మదరాసు నుండి చాలామంది బిచ్చగాళ్లు మన రాష్ట్రానికి వచ్చుచున్నారని ముఖ్యమంత్రి తెలిపినారు. భిక్షుకవృత్తి నిషేధించబడక పోయినచో సమస్య పరిష్కారము కాజాలదు. పూర్వహైదరాబాదు రాష్ట్రములోని భిక్షుకవృత్తి నిషేధచట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా అమలు పరచడానికి ముఖ్యమంత్రి గారు సుముఖతను ప్రకటించారు. భిక్షుకవృత్తిని నిషేధించే యీ చట్టాన్ని సత్వరముగా అమలు జరుపడానికి అవసరమైన చర్యలన్నిటిని ప్రభుత్వము వెంటనే ప్రారంభించడం సమంజసముగా నుండగలదు. భిక్షుకవృత్తి నిర్మూలన నేకాలములో జరుగకపోయినచో మన సాంఘిక అభ్యున్నతి ఆశయాలన్నీ అర్థరహితముగా ధ్వనించగలవని చెప్పకతప్పదు.

విద్యావిషయక సమస్యలపై ద్వైదినగోష్ఠి

హైదరాబాదు, అక్టో 9
విద్యావిషయక సమస్యలపై అక్టోబరు 23, 24 తేదీలలో రాష్ట్రప్రభుత్వం అధ్వర్యాన రెండు రోజుల సదస్సు ఇక్కడ జరుగుతుంది. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తారు.
విశ్వవిద్యాలయచట్టాలకు సవరణలు, టెక్, పి. యు. సి, మరియు డిగ్రీ కోర్సుల, సిలబస్‌లు యునిఫారంగా ఉండడం, వృత్తివిరామిక కోర్సులలో ప్రవేశానికి ఒక విధమైన నిబంధనలు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల ఏర్పాటు, సెకండరీ విద్య భవిష్యత్ వ్యవస్థ, ఎంపిక చేయబడ్డ కాలేజీలలో [సైన్సు కోర్సుల నిమిత్తం] షిఫ్టు పద్ధతివంటి సమస్యలను ఈ సదస్సు పరిశీలిస్తుంది. ఇందులో పాల్గొనడానికి డాక్టరు వి. కె. ఆర్. వి. రావు, డి. ఎస్. కొఠారి ఆహ్వానించబడ్డారు.
రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, రాష్ట్రప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్లు ఇందులో పాల్గొంటారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ మేనేజింగ్ కమిటీ

అసెంబ్లీ నుండి నలుగురి నియామకం
హైదరాబాదు, అక్టో 9
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వాహక కమిటికి రాష్ట్రశాసనసభ్యులు నుండి ముగ్గురు శాసనసభ్యులు, ఒక కమ్యూనిస్టు, మరొక లక్ష్య ప్రజాస్వామిక ఫ్రంట్ సభ్యుడు నేడిక్కడ ఎన్నుకోబడ్డారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వోటింగ్ జరిగినది.
ఎన్నుకోబడిన సభ్యులు:-
శ్రీయుతులు యస్. బాగారెడ్డి, కె. ఓబుల్ రెడ్డి, వెంకట్రిష్ణారావు (కాంగ్రెసు); టి. విశ్వేశ్వరరావు (కమ్యూ); కె. శేఖరరెడ్డి (ఫ్రంట్.)

బ్యూక్ బాండ్ తేయాకు కంపెనివారి విద్యాశాఖ నిర్వహించిన చిత్రలేఖన, వ్యాసరచన, హస్తాక్షరలేఖన పోటీల్లో గెలిచిన నల్గురు ప్రిటిష్ విద్యార్థులు ఇద్దరు టీచర్లతోసహా బహుమతిగా 16 దినాల భారత పర్యటన జరిపినప్పుడు ప్రసిద్ధమైన తాజ్‌మహల్ వద్ద తీసిన చిత్రం.

ఎక్కువ పంట పండించడమే దేశభక్తి నిదర్శనం

కంపోస్టు వారోత్సవాల సందర్భంగా రైతులకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి విజ్ఞప్తి

—మా విలేఖరి—
హైదరాబాదు, అక్టోబరు 9
వ్యవసాయోత్పత్తులను ముఖ్యంగా ఆహార ధాన్యాలను అధికంగా పండించడమే నేడు దేశభక్తికి నిదర్శనం. ప్రతి రైతు తాను పండించే పంటలో ఎకరానికి మరో ఒకటి రెండు బస్తాల ధాన్యాన్ని అధికంగా ఉత్పత్తిచేస్తే దేశం ఎదుర్కొంటున్న ఆహారకొరతి దూరమవుతుంది. ప్రతి ఏటా కోట్లకొలది విదేశీ మారకద్రవ్యాన్ని ఆహారధాన్యాల దిగుమతికయి ఖర్చు చేయాల్సిన అవసరంలేకుండా రైతులు చేయాలి అని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి విజ్ఞప్తిచేశారు.
హైదరాబాద్‌నగరానికి 22 మైళ్ళ దూరంలోగల ఏర్పులాబాదులో కంపోస్టు వారోత్సవాల సందర్భముగా నిన్న రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేయబడిన కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. భోజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా అధికారులు రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టరు డి. విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. హయాత్‌నగరు సమితి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.
సభకు అధ్యక్షతవహించిన హైదరాబాదు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భోజ్ రెడ్డి. దేశం స్వాతంత్ర్యాన్ని పొంది 17 సంవత్సరాలయినా ఆహారరంగంలో స్వయంసమృద్ధతను మనరాష్ట్రము సాధించుకోగలుగలేదని కొన్ని నెలల నుండి ఆహారధాన్యాల కొరత తీవ్రరూపందాల్చిందని అన్నారు. రైతులు అధికంగా కష్టించి వ్యవసాయోత్పత్తుల పెంచాలని అప్పుడే ఆహారకొరత తీరుతుందని ప్రభుత్వం అధికారోత్పత్తి సాధనకు అన్నివిధాలా ప్రోత్సాహమిస్తున్నదని శాస్త్రీయపద్ధతులద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధిపరచి పంటగుండెదిగి, ఇప్పుడిస్తున్న పంటి రెట్టు పెంచవచ్చని చెప్పారు. హైదరాబాద్ జిల్లా గ్రామాలకు రాజధాని నగరము చేరువలో ఉన్నందువలజిల్లాలో కార్డులెక్కువగా హైదరాబాదుకో ఉండటానికి అలవాటుపడ్డాని గ్రామాలలో వారు ఎక్కువగా ఉండనందువలన పాడించబడవలసినంతగా అభివృద్ధిని అందుకోవలేకపోతున్నామని అన్నారు.

మంత్రి బలరామిరెడ్డి ప్రసంగం

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రసంగిస్తూ ఆహార లోటు పూర్తి దేశానికి ఖాళ్యాగాలవంటిదని ప్రతిటా ఇతర రాష్ట్రాలకు 7 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేస్తున్నదని దేశం యెదుర్కొంటున్న ఆహారకొరత దృష్ట్యా అధికంగా ధాన్యాన్ని ఉత్పత్తి చేయవలసిన అవసరము కలదని వివరించారు. ప్రతిటా విదేశాలనుండి దాదాపు 200 కోట్ల మేరకు ఆహారధాన్యాల దిగుమతి చేసుకుంటున్నామని తమధ్య తిండిగింజల కొరత వంటలు చెడ్డట్టు వరద్దులు తదితర కారణాల వల్ల ఇంకా పెరిగిందని శెలిపారు.
ప్రజల అవసరాల తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిది. దీన్ని ఎవరూ కాదనలేరు. హైదరాబాదులాంటి నగరాల ప్రజలకు జిల్లాల నుండి ఆహార ధాన్యాల సరఫరాచేయడంలో అర్థమున్నదికాని ఈమధ్య మల్కాజిగిరి లాంటి కొన్ని గ్రామాలవారు గూడా ఆహారధాన్యాలు కావాలని ప్రభుత్వాన్ని కోరడం తీరుకు ఆశ్చర్యాన్ని కలిగించినదన్నారు.
పంటదిగుబడిని పెంచడానికి యెరువుల వాడకం అవసరం. యెరువుల వల్ల భూమి యొక్కువ సారవంతమవుతుంది అంటే ఎరుగుదురు. ప్రతి యేటా కంపోస్టు వారోత్సవాలు యెరువుల ప్రాధాన్యాన్ని వివరించడానికే జరుపబడుతున్నాయి. కేవలం రసాయనిక యెరువులు నష్టకారి కావున సహజమైన యెరువులు వచ్చి యెరువులవాడి ఫలసాయాన్ని పెంచాలి అని వ్యవసాయ మంత్రి కోరారు. మనం వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని గూడా స్థాపించుకున్నామని వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పుల తేవడానికి ఈ విశ్వవిద్యాలయం తోడ్పడగలదన్నారు.
ఆహారపంటలకు కేంద్రప్రభుత్వం న్యాయమైన ధరల నిర్ణయించుకున్నదని ప్రభుత్వం నిర్ణయించే ధరలకన్నా మార్కెట్ రేటు పడిపోయినప్పుడు ప్రభుత్వమే ధాన్యాన్ని కొని రైతులకు నష్టంలగకుండా చూస్తుందని వ్యవసాయం చేయడానికయి అవసరమైన పెట్టుబడి పెట్టే స్థితిలో నూటికి 20 మంది రైతులు గూడా ఉండరని అందువల్ల రైతులకు యెరువులు విత్తనాలు తదితర అవసరాలకై వలసినంత రుణాల మంజూరు చేస్తున్నదని శ్రీ బలరామిరెడ్డి తెలిపారు.
ఆహారధాన్యాలనేకాక ఇతర వ్యవసాయ ఉత్పత్తులను బాగుగా పెంచాలని వీరు కోరారు. పదులాబాదు సర్పంచ్ శ్రీ నారాయణ గ్రామ అవసరాలకై వ్యవసాయమంత్రికి మెమోరాండాన్ని సమర్పించారు. హెల్త్ సెంటరును స్థాపించాలని చెర్యను మరమ్మత్తు చేయించాలని మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

బంగారంకంట్రోలు నిబంధనలు రాజ్యాంగ బద్ధమే

బొంబాయి హైకోర్టు తీర్పు

బొంబాయి, అక్టోబరు 9
బంగారం కంట్రోలు నిబంధనలు, రాజ్యాంగ బద్ధమైనవనీ చెల్లుబాటుకాగల ఉత్తర్వు లేవనీ ఈవేళ బొంబాయి హైకోర్టు తీర్పునిచ్చింది.
జైన వ్యాపారులు అమీ చంద్ వాజీ, చంద్రకుమార్ అమీచంద్‌లు భారత ప్రభుత్వంపైన, బంగారం కంట్రోల్ బోర్డు అధ్యక్షులు శ్రీ జి.వి. కోటక్ మరిముగ్గురు సభ్యులు, కేంద్ర ఎక్సయిజు కలెక్టరులపైన పెట్టిన రిట్ దరఖాస్తుసందర్భంలో బొంబాయి హైకోర్టువ్యాయమూర్తులు శ్రీ టాంజే, శ్రీ సాయకులు విచారణ జరిపి రిట్ దరఖాస్తు తోసివుచ్చారు.
రిట్ పెట్టిన ఇరువురు వ్యాపారస్థులూ చంద్రకుమారు, అమీచందు అండ్ కంపెనీ పేరుతో బంగారం వ్యాపారం జరుపుతున్నారు.
బంగారం కంట్రోలు నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని వీరు రిట్‌లో వాదించారు.
జైనమత సంప్రదాయం ప్రకారం పుజాది కాలందు శుద్ధబంగారం, బంగారు ఆభరణాలు భగవంతునికి అర్పించాలనీ ఈ నిబంధనల వలన ఈ పూజా స్వేచ్ఛ మతస్వేచ్ఛ అడ్డగించబడుతున్నదనీ కాగా ఇది రాజ్యాంగవిరుద్ధమనీ పిటిషనర్లు వాదించారు. ఇటువంటి సంప్రదాయమేమీ లేదనీ, స్వచ్ఛసువర్ణాభరణాలే భగవంతుని కర్పించాలనీ యెక్కడా లేదనీ ప్రభుత్వం తరపున వాదించబడి ది.

రాయపోల్‌లో కుంభవృష్టి

రాయపోలు, అక్టోబరు 9
ఇబ్రాహీం పటన్ తాలూకా రాయపోల్ గ్రామములో గత ఆదివారం రోజున కురిసిన కుంభవృష్టి వల్ల ఆ గ్రామపు చెరువు అలుగు ఉద్ధృతంగా ప్రవహించి కనకమ్మ అను అనాథసుముంచిపోసినది. పొర్లిపోతున్న చెరువును చూచుటకు వచ్చిన రామదాసు అను విద్యార్థి నర్సింహ అను వారిరువురు కనకమ్మను రక్షించారు.
ఇదే గ్రామంలో ముగళవారం రోజున ఇల్లు కూలిన కారణంగా బాగమ్మఅను స్త్రీ దుర్మరణంపాలైంది.

విద్యుదాఘాతానికి ఒకని మృతి

తెనాలి, అక్టోబరు 9
నిన్న గంగమ్మపేటవద్ద కవిద్యుచ్ఛక్తి సరఫరాపైపని చేస్తున్న ఎలక్ట్రిసిటీ శాఖ పనిమనిషి మల్లెలు విజయమోహనరావు 28సంవత్సరాలు విద్యుదాఘాతానికిపాల్పడి అస్పృతిలోచేర్చినతర్వాత ఒకగంటకు మరణించాడు.

ముంతాజ్ సైన్స్ కళాశాల విద్యార్థి యూనియన్ ఎన్నికల వ్యవహారం

హైదరాబాదు, అక్టోబరు 9
మలక్‌పేట ముంతాజ్ సైన్స్ కాలేజి విద్యార్థి యూనియన్ ఎన్నికనందర్భంగా నిన్న మొత్తం 450మంది విద్యార్థులకు 114 మంది మాత్రమే హాజరయినారని మిగతావారు కాలేజి అధికారుల అనుచిత వైఖరులకు నిరసనగా ఎన్నికల్ని బాయికాట్ చేశారని తెలుస్తున్నది. ఎన్నికల్లో పాల్గొని విద్యార్థులు కొత్తగా ఎన్నికలు జరిపించాలని కోరుతూ ప్రదర్శనలు జరిపారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలరు ఈ ఎన్నిక వ్యవహారాన్ని గురించి విచారించడానికి వాగ్దానంచేసినట్లుకూడా తెలుస్తున్నది.

బక్షి అరెస్టుపై కాశ్మీర్ శాసనసభలో ప్రస్తావన

శ్రీనగర్, అక్టో 9
ప్రజా శాంతిభద్రతలు, సక్రమ పరిపాలనా నిర్వహణల దృష్ట్యా ప్రభుత్వం బక్షి గులాం మహ్మద్‌ను అరెస్టుచేయవలసి వచ్చిందనీ కొన్ని పక్షపాతులవల్ల ఈ చర్య తీసుకోకతప్పలేదనీ కాశ్మీర్ ప్రధాని జి. ఎం. సాదిఖు నేడు కాశ్మీర్ ఉభయ శాసనసభల్లోను తెలిపాడు. అనవసర వ్యవహారాలు కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ వ్యక్తిగత లాభాలకు బక్షి తన ఉన్నత పదవిని దుర్వినియోగపరుచుకున్నాడని అనుమానించబడిందనీ సాదిఖు ప్రకటించారు.
బక్షి అరెస్టును గురించి కాశ్మీర్ శాసనసభ వాయిదాను గురించి నేడు పలువురు సభ్యులుశాసనసభలో చర్చను కోరారు.
నిబంధనల ప్రకారం ఈ విషయాలపై చర్చలకు అవకాశం లేదనీ సభ్యులు కావలసిన సమాచారం అడిగి రాబట్టుకోవచ్చుననీ స్పీకర్ తెలిపారు.

అధికారభాషగా తెలుగు అమలుకు అనవసరజాప్యం

రాష్ట్ర అనువాదమండలిని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రిమార్క్

హైదరాబాద్, అక్టో 9
ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుఅధికారభాషగా వీలున్నంతత్వరలో అమలు పరచేందుకు అనువుగా చట్టాలను, నియమనిబంధనల్ని, ఉత్తర్వులను తెలుగులోకి మార్చడానికి వేగవంతంగా కృషి జరుపవలసిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న రాష్ట్ర అనువాదమండలిని కోరారు.
ఇటీవలగా రాష్ట్రప్రభుత్వం 9 మంది సభ్యులతో అనువాదమండలిని ఏర్పాటుచేసింది. దీనికి న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షులు. ఈ అనువాదమండలి లాంఛనప్రాయ ప్రారంభోత్సవము నిన్న ముఖ్యమంత్రి జరిపారు. ప్రజాస్వామ్యం దేశంలో ప్రజలభాషలోనే చట్టాలు, ఉత్తర్వులు ప్రజలకందుబాటులో ఉండడం అవసరమనీ ఈ రంగములో మన రాష్ట్రంలో జరిగినకృషి మనం ఆశించినంతగా లేదనీ అనవసర జాప్యం జరుగుతున్నట్లు తాను భావిస్తున్నాననీ 17 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం ఎనిమిదిసంవత్సరాల భాషా రాష్ట్రనిర్మాణానంతరంకూడా ఇంకా మనం తొలిదశలోనే ఉన్నామనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి మండలి చారు అభివృద్ధికరమైన తెలుగు టైప్ రైటర్ కీబోర్డు తయారైందనీ దాని వైపుచ్యాన్ని పరిశీలించినతర్వాత ఆమోదించడం జరుగుతుందనీ అప్పుడు రాష్ట్రానికి 10 వేల తెలుగు టైపు రైటర్లు అవసరమౌతాయనీ, కీబోర్డు ప్రమీకరణ జరుగగానే కొన్నివందల టైపురైటర్లు తయారుచేయించి వాటిని నిర్వహించడానికి కొన్నివందల మందికి శిక్షణఇవ్వాలని తాను సూచిస్తున్నాననికూడా ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎక్కువమందికి పనికివచ్చే చట్టాలు, నిబంధనల అనువాదానికి ముందు అనువాదమండలి పూనుకోవాలనికూడా ఆయన సూచించారు.
ఈ అనువాదమండలి అధ్యక్షుడుగా ఉండి తనసహాయాములో శాసన, న్యాయ, పరిపాలనా పరిభాషా నిఘంటువులు తయారుచేయించిన మాజీ స్పీకరుస్వర్గీయ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకు ముఖ్యమంత్రి జోహార్లర్పించారు.
శ్రీ పి.వి. నరసింహారావు స్వాగతోపన్యాసమిస్తూ తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టేక్రమంలో రాష్ట్రప్రభుత్వం శాలూకాఅంతకు దిగువ స్థాయిల్లో 20శాతంలందు ఉత్తరప్రత్యుత్తరాలకు తెలుగు భాషను ప్రవేశపెట్టిన అంశం ప్రస్తావించారు. మూడు తయారైన పారిభాషిక నిఘంటువులకు అనుబంధ నిఘంటువులు తయారవుతున్నాయనీ తెలుగు షార్టుహాండ్ మరియు టైపు రైటింగ్ ముద్రణలో ఉందనీ కూడా ఆయన చెప్పారు.
తెలుగు కీబోర్డు ప్రమీకరణ డిసెంబరులో సాగగలదన్నారు
ఇప్పటికి రాష్ట్రంలో అమల్లోఉన్న 366 చట్టాల్లోను 40 చట్టాలు అనువదింపబడ్డాయనికూడా శ్రీ పి. వి. నరసింహారావు తెలిపారు.
ప్రధానకార్యదర్శి శ్రీ అనంతరామను ధన్యవాదాలర్పించారు.

మంత్రగాళ్లని తలచి ఇద్దరి వధ

హైదరాబాదు, అక్టోబరు 9
తూర్పుగోదావరిజిల్లా అమలాపురంతాలూకా వలసలగ్రామపు సంగడి నరసిహమూర్తి అతనిభార్యపుడుఅప్పారావును ఈనెల ఆరవ తేదీన పదిమంది కలసి బల్లెములతో పొడచి చంపారు
అప్పారావు అనువతిలోచేర్చ బడేలోగా చచ్చిపోయాడు. వీరిద్దరూ మంత్రగాళ్లని బంగారుస్వామి అనువనిపై సేకబడి చేశారని చంపారట. పోలీసుకేసు రిజిష్టరుచేసి దర్యాప్తుసాగిస్తున్నారు.

బక్షి అరెస్టుపై కాశ్మీర్ శాసనసభలో ప్రస్తావన

శ్రీనగర్, అక్టో 9
ప్రజా శాంతిభద్రతలు, సక్రమ పరిపాలనా నిర్వహణల దృష్ట్యా ప్రభుత్వం బక్షి గులాం మహ్మద్‌ను అరెస్టుచేయవలసి వచ్చిందనీ కొన్ని పక్షపాతులవల్ల ఈ చర్య తీసుకోకతప్పలేదనీ కాశ్మీర్ ప్రధాని జి. ఎం. సాదిఖు నేడు కాశ్మీర్ ఉభయ శాసనసభల్లోను తెలిపాడు. అవినీతి వ్యవహారాలు కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ వ్యక్తిగత లాభాలకు బక్షి తన ఉన్నత పదవిని దుర్వినియోగపరుచుకున్నాడని అనుమానించబడిందనీ సాదిఖు ప్రకటించారు.
బక్షి అరెస్టును గురించి కాశ్మీర్ శాసనసభ వాయిదాను గురించి నేడు పలువురు సభ్యులుశాసనసభలో చర్చను కోరారు.
నిబంధనల ప్రకారం ఈ విషయాలపై చర్చలకు అవకాశం లేదనీ సభ్యులు కావలసిన సమాచారం అడిగి రాబట్టుకోవచ్చుననీ స్పీకర్ తెలిపారు.

కార్మిక విద్యా కేంద్రాల ప్రయోజనాలు

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య వివరణ
న్యూఢిల్లీ, అక్టోబరు 9
1963-64 సంవత్సరంలో కార్మిక విద్యా కేంద్రాలు 65 వేల కార్మికులకు శిక్షణ ఇచ్చాయని కేంద్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రి శ్రీ డి. సంజీవయ్య పేర్కొన్నారు. గడచిన నాల్గు సంవత్సరాలలో శిక్షణపొందిన మొత్తం కార్మికుల సంఖ్యకన్నా గత సంవత్సరం శిక్షణపొందిన కార్మికులసంఖ్య అధికం.
కార్మిక విద్యా కేంద్ర బోర్డు వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ సంజీవయ్య ఇప్పటివరకు 5 వేల కార్మిక ఉపాధ్యాయులు 150 వేల కార్మికులు శిక్షణ పొందారని వివరించారు.
ప్రస్తుతం మనదేశంలో 24 ప్రాంతీయ 80 ఉప ప్రాంతీయ కేంద్రాలున్నాయి ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మరో ఐదారు కేంద్రాలు తెరువబడుతాయి. 1965-66 లో మరో కొన్ని కేంద్రాలు తెరువబడగలవు.

కరీంనగరంలో గాంధీ జయంతి

కరీంనగర్, అక్టోబరు 9
తేది 2-10-64 కరీంనగరంలో జిల్లా సర్వోదయ మండలి పక్షమున గాంధీ జయంతి ఉత్సవములు బ్రహ్మాండముగా జరిగినవి.
ఉదయం జేసిస్ కాలేజ్ స్కూలులో 890 మంది విద్యార్థులు సూత్రయజ్ఞ

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు ఎ.పి

ఫోన్ నెంబరు 42262

9-10-1964

వన్నె బియ్యం	
దొడ్డుబియ్యం	
బియ్యం అక్కు భూ	
నెబ్ బియ్యం	
గొల్లెబియ్యం	
తెల్లజొన్నలు	85-00 90-00
పచ్చ జొన్నలు	77-00 80-00
చప్టి జొన్న	81-00 85-00
యెర్రజొన్నలు	74-00
కందులు పెద్దవి	108-00 106-00
కందులు చిన్నవి	98-00 100-00
పెసలు కొత్తవి	80-00 84-00
మినుములు	68-00 70-00
శనిగలు	108-00 110-00
తెల్లము	65-00 80-00
మిర్చి	180-00 225-00
చింతపండు	85-00 100-00
ఉలవలు	68-00 75-00
ఉల్లిగడ్డ పా॥	90-00 105-00
తెల్ల ఉల్లిగడ్డ	82-00
అన్నిగొడుమలు	120-00 185-00
ఎర్రగొడుమలు	100-00 120-00
మక్కగొడుమలు	108-00 100-00
పద్దలు	68-00 78-00
కుసుమలు	77-00 80-00
నువ్వులు	140-00 175-00
ఇలాతిపం॥చి॥చ॥కి	80-00 180-00
ఇలాతిపలుకు పెద్దకి	180-00 182-00
ఆముదాలు	79-00 88-00
పత్తిగింజలు	40-00 47-00
నూనె (10కి॥లోగా॥	81-50

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి.

చిన్న టెండర్ నోటీసు

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలుకా ఇనిగల్ గ్రామము హన్మాజీ పేట వాగు ప్రాజెక్టును నిర్మించుటకు లంప్‌సమ్ ఫారము టెండర్లు మొదటి తరగతి కంట్రాక్టర్ల నుండి 18-11-64 న 8 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీయర్ పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్ హన్మకొండగారిచే తీసుకొనబడును.

1. ధరావతు రూ. 7000/-
2. టెండరుఖరీదు రూ. 17-34
3. దరఖాస్తులు, ఆఖరి తేది. 3-11-1964
4. టెండర్లు, అమ్ముతేది. 11-11-1964

(టి. భావనారాయణ)

సూపరింటెండింగ్ ఇంజనీయర్.

దసరా, దీపావళికి

నూతన స్టాకు వచ్చినది

పోచంపల్లి పటోల సిల్క్ చీరెలు, సిద్దిపేట చీరెలు అందమైన వెంకటగిరి చీరెలు ఇప్పుడే వచ్చినవి.

గవర్నమెంట్ హ్యాండీక్రాఫ్ట్స్ అండ్ నాటేజ్ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-1

టెలిఫోన్ నెం. 35028

(పనివేళలు: ఉ॥ 10-0 నుండి సా॥ 8-0 గం)

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13



జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాసు-4.

బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంబకోణం; తిరువిరాపల్లి-2; హైదరాబాద్-20



హైదరాబాద్-ఎ

ఆదివారం అక్టోబరు 11

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని. 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తిపాటలు), 7-30 అమరవాణి (విజయవాడనుండి కిలే), 7-45 హీరాబాయ్ బరోడేకర్: ఖయాల్, 8-00ఆం-వా, 8-15లలిత సంగీతం, 8-30 మరాటీ శ్రోతలకు, 9-00 వాతావరణ సూచన, బచ్చోం కేలియే, 9-30 కన్నడ శ్రోతలకు, 10-00 సర్గం హిందీలో కదంబ కార్యక్రమము, 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00రంగవల్లి, 1-40హిం-వా, 1-50తె-వా, 2-00 ప్రాదేశిక సుగమసంగీత, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము పిల్లల కార్యక్రమము, 3-00 నాటి [విజయవాడ నుండి కిలే], 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశం, 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30నగరవాణి నగర శ్రోతలకు, 7-45 హైదరాబాదుబివలె, 8-00 ఆంగ్లములో, 8-15 చిత్రసీమ, 8-45ప్రసంగము (ఉర్దూ), 8-55వస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హీరాబాయ్ బరోడేకర్: తుమీ, 9-45 కవరస్, 10-30 ఆం-వా 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

కందిపప్పు	138-00 140-00
చిన్న కందిపప్పు	130-00 135-00
మినపపప్పు	92-00
పెసరపప్పు	115-00 116-00
సెనగపప్పు	128-00 132-00
ఎర్రబొబ్బర్లు	64-00
పిరిసెనగపప్పు	198-00
దనియాలు కొ॥	190-00 206-00
యిలాతికాయ కొ॥	45-00 60-00
కల్నిపిండి	81-50
ఎరండి కల్ని	22-00
పసుపు	160-00 170-00
ఆముదం	20-50
ఆవాలు	116-00 120-00
మక్కజొన్నలు	68-00

హైదరాబాద్-బి

69.42 మీ (8655 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

ఉ॥6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 వ్రసార సమాప్తి.

49.02 మీ [6120 కిలోసై]

8-00 హైదరాబాదు ఎ వలె, 8-30 గోసవిడు షేకుహుస్సేన్ సాహెబ్: నాదస్వరం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

[హైదరాబాద్ మాతమే]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 గానకదంబం, 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి: నిలయ విద్యాంసులు, 8-00 హైదరాబాదు ఎ వలె, 8-45 గాన సుధ రాధ, జయలక్ష్మి, ఎం. ఎల్. వసంత కుమారి, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లములో, 9-30 సంగీతామృతం: ఎం. బాలమురళీకృష్ణ, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

[245.9 మీ (1220 కిలో

వివిధ భారతి (కిలే)

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, వ్రసారవిశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీతశిక్షణ, 7-30అమరవాణి, 7-45 సుబద్ధ సంగీత్, 8-00 ఆం-వా 8-15 ప్రాంజలి, 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 తె. కిరీట్ కుమారి, 1.00 రంగవల్లి [హైదరాబాదునుండి కిలే], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 అబల నాటిక, 4-00ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 చైతిక ప్రసారాలు, 8-00 ఎం. బాలమురళీకృష్ణ, 8-55 వస్తుతాంశము, 9-00ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విశాఖ సంగీతము, 9-30 రాగరసం, 9-45 లలితసంగీతం,10-00 కె కిరీట్ కుమారి, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి [కిలే]

కడప

265.5మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥6-00 నుండి రా॥9-30 వరకు



మీరాలం చెరువువద్ద ఏర్పాటైన నెహ్రూ జూలాజికల్ పార్కును పదవ వన్యప్రాణి సప్తాహం సందర్భంగా గవర్నర్ శ్రీ పట్టంశానుపిళ్ళై గత ఆదివారంనాడు సందర్శించినప్పటి కొన్ని దృశ్యాలు

జింకకొమ్ముల రహస్యం

జింకకు కొమ్ములు రాలిపోవడం, తిరిగి పెరగడంలోని రహస్యాన్ని ఇంకా తెలుసుకోవాల్సి ఉంది. కేవలం జింకకు మాత్రమే యీవిధమయిన పొడుపైన యెముకల నిర్మాణం (కొమ్ములు) ఉండి ఏటా రాలిపోవడంలోని ప్రకృతి రహస్యం ఏమిటో అర్థం చేసుకోవడం చాలా కష్టమయిన విషయం.

జింకపురెలోని భాగమయిన ఉపరితలంనుండి యీ కొమ్ములు పెరుగుతాయి. దీనిని "వెల్వెట్" అంటారు. ప్రథమంలో ఇవి మెత్తని బొడిమలుగా కనపడి త్వరితగతిని పొడువు పెరుగుతుంటాయి. వయసులో ఉన్న జింకకొమ్ము మామూలు ఇనుప కొయ్యలాగ ఉంటుంది. జంతువు పెరుగుదలతో కొమ్ములురాలి పెరుగుతూ శాఖలుగా అభివృద్ధిచెంది తుదకు దుప్పి కొమ్ముల పూర్తి ఆకారాన్ని పొందుతాయి. ఉదాహరణకు దుప్పికొమ్ముల శాఖలన్నీ తిరిగి పెరిగి మూడవ సంవత్సరములో పూర్తి ఆకారాన్ని పొందుతాయి. ఈ కొమ్ములశాఖల అభివృద్ధి స్థాయి పూర్తిఅయ్యాక ప్రతి తిరుగు పెంపకంలో శాఖపరిమాణం పెరుగుతుంది. అతర్వాత గరిష్ఠపెరుగుదలఅందుకొనితిరిగికీణిస్తాయి. అందువల్ల ముసలి జింకలకు విధిగా పెద్దకొమ్ములు ఉండవు.

క్రొత్తగా పెరిగే కొమ్ము దట్టమైన మెత్తని చర్మం ఒకరలో ఇమిడి ఉంటుంది. దీని మృదుత్వం, మాంస గ్రంథులసంబంధమైన చక్కని వెంటుకలు మొకములు మాదిరిగా ఉంటుంది. యీ వెల్వెట్ అనేక రక్తనాళాంతో కూడి ఉండి అతినున్నితంగా ఉంటుంది. అందువల్ల సునాయాసముగా గాయపడుతుంది. వెల్వెటులో ఉన్నప్పుడు జింక తన కొమ్ములను కాపాడుకోవడములో చాలా జాగ్రత్తగా ఉంటుంది. సహజంగా అడవులలో నివసించే జింక యీ ప్రమాదము నుండి తప్పుకోవడానికి బహిరంగప్రదేశాలలోకి ప్రవేశిస్తాయి. వెల్వెటులో ఉన్న జింకలు తప్పనిసరిగా తగాదాలకు తలబడినప్పుడు కాళ్ళపై నిల్చి ముందరిపాదములతో కొట్టుకొంటాయి.

కొమ్ములు గరిష్ఠ పెరుగుదలకు చేరిన తర్వాత కొమ్ము మొలచిన భాగంలో "బర్"అనబడే యెముకల వలయం ఏర్పడుతుంది. యీ వలయం క్రమంగా ముడుచుకుపోయి కొమ్ములకు రక్తప్రసారం ఆపుచేస్తుంది. రక్తనాళాలు ఎండిపోయిన కారణముగా వెల్వెటు కుదించుకపోయి చర్మం విడిపోతుంది. తుదకు జింక దీనిని తుడిచివేస్తుంది. ఇలా రుద్దివేయడానికి దుప్పులకు తమప్రత్యేకచెట్లు ఉంటాయి. దీనికై యీ చెట్టుకింద ప్రతిరాత్రి దుప్పులు గుంపుగా చేరుతాయి. యీ వెల్వెట్ పూర్తిగా వదలిన యీ కొమ్ములను "పరిశుభ్రమైనవి" గా వర్గీకరిస్తారు.

జింకకొమ్ముల పరిశుభ్రత, గట్టిపారేకాలం, వాటి రుతుకాలము ఒకే సమయంలో సంభవిస్తాయి. జింకలు తమ కొమ్ములను మాంసభక్షక జంతువులనుండి రక్షించుకోడానికి ఉపయోగించడమే గాక రుతుకాలములో లేదికొరకు జింకలు పరస్పరము పోరాడడానికి కూడా ఉపయోగిస్తాయి.

బొంబాయి నేచరల్ హిస్టరీ సొసైటీవారి వివిధ వస్తు ప్రదర్శనశాలలో రెండు దుప్పుల తలలు ఒకదానిలో ఒకటి చొచ్చుకపోయి చూడడానికి చాలావింతగా అనిపిస్తాయి. ఈ దుప్పుల తలలమీద ఉండే కొమ్ములు ఒకదానితో ఒకటి పెనవేసుకుని, ఊడదీసినా విడివడనంతగా అల్లుకుపోయాయి. బహుశా యీ రెండు దుప్పులూ ఒకదానితో ఒకటి పోట్లాడుకోవడంలో ఇలా ఇరుక్కుపోవడమూ, తద్వారా ఆ రెండూ మరణించడమూ జరిగి ఉండాలి.

దుప్పులు ఋతుకాలముతర్వాత కొంతకాలంవరకూ కొమ్ములుంచుకుని ఆతర్వాత విడిచివేస్తాయి. పిల్ల దుప్పులు పెద్దవాటికన్నా త్వరత్వరగా కొమ్ముల్ని రాల్చివేస్తాయని సాధారణముగా చెప్తుంటారు. మంచి ఆహార పోషణ ఉండినాకూడా కొమ్ములు త్వరగా రాల్తుంటాయి. ఆహారంసమృద్ధిగా లభించేప్పుడు ఆరుతువేకొమ్ములు పెరిగేకాలం,కింద శీమారుతుంది. దీనిని బట్టి ఆహారానికి, కొమ్ములు పెరగడానికి సంబంధంఉన్నట్టు అర్థమవుతుంది. కొమ్ములుఅంటే ఒకరకంగా చెప్పాలంటే గుల్లలేని ఎముకలన్నమాట అందుచేత అవిబాగా పెరగాలంటే కాల్షియం అధికంగా కావాలి. మన దేశములో మధ్యప్రదేశ్‌లోని కొన్ని కొన్ని అరణ్యాలలో పెద్దపెద్దకొమ్ముతో దుప్పులు కనిపిస్తాయి. అరణ్యాలలోని భూమిలో అధికంగా కాల్షియము ఉండడమే ఇందుకు కారణం.

కొమ్ముల్ని రాల్చివేయడంలో ఒక క్రమపద్ధతిలేకపోతే అందుకు కారణం అదినివసిస్తున్న ప్రాంతంలోని మట్టిలో తగినంతగా కాల్షియంలేదని అర్థం. కాల్షియం లోపించిన ప్రాంతాలలోని దుప్పులు కామురాల్చిన కామ్రుల్ని, కొమ్ములకు అంటివున్న మెత్తటి వెల్వెట్ భాగాన్నీ కూడా తింటూంటాయని తెలిసింది.

కొమ్ములు దుప్పులకు రక్షణాంగాలుగా ఉపయోగపడినప్పటికీ అనిముందుగా పసికట్టడంద్వారా, శబ్దగ్రహణద్వారా, నిశితదృష్టిద్వారా వేగంగా గెంతుకుంటూపోవడంద్వారాఆప్రమాదము నుంచితప్పించుకొంటూ ఉంటుంటాయి.

సింహళంలో అంతర్జాతీయ నేత్రనిధి సంస్థ

నేత్రవైద్య నిపుణుల సమావేశంలో సింహళ వైద్యుని సూచన

వాషింగ్‌టన్, అక్టో 9

పొరుగుననున్న ఆసియా రాజ్యాలన్నింటికి సహాయకముగా ఉండేట్లు సింహళంలో ఒక అంతర్జాతీయ నేత్రనిధి సంస్థను స్థాపించాల్సిందిగా సింహళ వైద్యాధికారి ఒకరిక్కడ కోరారు.

ఇక్కడ జరుగుతున్న నేత్రవైద్య నిపుణుల సమావేశానికి హాజరయిన సింహళ వైద్యాధికారి డా॥ హాడ్సన్ సిల్వా ఈ సూచన చేస్తూ సింహళంలో నేత్రదానం చేసిన వారెక్కువగా ఉన్నారనీ చుట్టుపట్ల దేశాలకు ఏటా 200 జాతా నేత్రాలు పంప వీలున్నదనీ తెలిపారు.

ఈ సమ్మేళనానికి 60 దేశాల నుండి నేత్రవైద్యులు హాజరవుతున్నారు.

సింహళంలోనే నేత్రనిధి సంస్థను స్థాపిస్తే ఇండియా, థాయిలాండ్, జపాన్, మలేషియా, దక్షిణవియ్నాం, హాంగ్‌కాంగ్‌లకు కూడా నేత్రాలు సప్లయిచేసే వీలుందని కూడా ఆయన అన్నారు.

అంతర్జాతీయ ఔషధ ప్రదర్శనం

కొలోన్, అక్టో 9

అంతర్జాతీయ ఔషధ, రసాయనిక ద్రవ్యాల ప్రదర్శనం ఫెడరల్ రిపబ్లిక్ జర్మనీలోని కొలోన్‌లో సెప్టెంబరు 24వ తేదీ నుంచి 28 వరకు జరిగింది.

వివిధ వ్యాపార సంస్థల లక్ష్యాలు ఈ ప్రదర్శనంలోని వైవిధ్యంలో ప్రతిఫలించినవి. ప్రదర్శనంలో చూపబడిన పెక్కు ఔషధాలకు, రసాయనిక ద్రవ్యాలకు వ్యాపారస్థులు సంతృప్తి ప్రకటించి, కొనడానికి ఆర్డర్లు యిచ్చారు. ప్రదర్శనములోని వస్తువైవిధ్యం విశేష ప్రాధాన్యం వహించింది.

ఈ ప్రదర్శనంలో 605 వ్యాపార సంస్థలు పాల్గొన్నవి, వాటిలో 82 విదేశీ సంస్థలు. దీనిని 84 దేశాలకు చెందిన 85,000మంది వ్యాపారస్థులు, తదితరులు తిలకించారు. వారిలో 1,900మంది విదేశీయులు. ఈ దేశాలలో మొదట పేర్కొనవలసినవి హాలెండ్, బెల్జియం, ఫ్రాన్స్ తర్వాత చెప్పతగినవి స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఫిన్‌లాండ్, గ్రేట్ బ్రిటన్, డెన్మార్కు.

(యు.పి.ఎస్.)

యునైటెడ్ స్టేట్సులో ప్రత్తి పంట

వాషింగ్‌టన్ అక్టోబర్ 9

1964 సంవత్సరానికి యునైటెడ్ స్టేట్సులో ప్రత్తి 15274 వేల బేళ్లు సంపగలదని అంచనా వేయబడినది గత సంవత్సరము యునైటెడ్ స్టేట్సులో పండిన ప్రత్తి 15327 వేల బేళ్లు ఒక్కొక్క బేలులో 500 పౌండ్ల ప్రత్తి ఉంటుంది ఎకరానికి 522 పౌండ్ల ప్రత్తి యునైటెడ్ స్టేట్సులో పండించబడుచున్నది.

ధైర్యంగా పట్టుదలతో అన్ని సమస్యల ఎదుర్కొనాలి

ఆర్. ఎస్. ఎస్. నాయకుని ప్రకటన

వరంగల్, అక్టోబరు 9

శాస్త్రీయగాని లేక మనదేశములోని మరే ఇతర భూభాగముకాని ఏ దేశానికి ఇచ్చేది లేదని మన స్వాతంత్ర్యానికి సంబంధించినంతవరకు పాకిస్తాన్‌తోగాని చైనాతోగాని జేరమాడేదిలేదని గతరాత్రి ఆర్. ఎస్. ఎస్. నాయకుడు ఎం. ఎస్. గోల్వాల్కర్ ఇక్కడ పేర్కొన్నారు.

ధైర్యముతో పట్టుదలతో పనిచేస్తే మన దేశము నేడు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కరింప వచ్చునని దమ్మశావసరము ప్రజలంతా ఐక్యముగా పనిచేసి దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనడమేనని గోల్వాల్కర్ సూచించారు.

టిబెట్‌ను చైనా కాజేస్తుండగా చూస్తూ కూర్చోవడముతప్పనే అది మనదేశంపైకివచ్చి సరిహద్దులో కొంత భూభాగాన్ని ఆక్రమించుకున్నదని వీరన్నారు.

ప్రేమికుల ఆత్మహత్య

హైదరాబాద్, అక్టోబరు 9

గుంటూరుజిల్లా రసూల్ పేటలో ప్రేమికులిద్దరు ఆత్మహత్య చేసుకున్నారు.

రామ్‌మోహన్ రావు అను 20ఏండ్ల యువకుడు జయలక్ష్మి అను అమ్మాయిని ప్రేమించాడు. అక్టోబరు 8వ తేదీన రామ్‌మోహన్ రావు ఈబాలిక కలిసి లేచిపోగా బాలిక తండ్రి పోలీసులకు రిపోర్టు ఇచ్చాడు. పోలీసులు గాలించి ఈ ఇద్దరు ప్రేమికులను పట్టుకొని రసూల్ పేట పోలీసు స్టేషన్‌కు తీసుకొని వచ్చి బాలిక తండ్రికి కబురంపారు. ఈలోగా రామ్‌మోహన్ రావు బయటికి వెళ్ళి ఏదో తినుబండారాన్ని కొనుక్కువచ్చి ఆ బాలికకు ఇచ్చి తనూ తిన్నాడు. త్వరలోనే ఇద్దరూ మూర్ఛపడిపోయి వైద్యసహాయము వచేలోగా అసువులు బాశారు. వీరు తిన్నఆహారములో ఎండిన్ కలదట.

కరీంనగరానికి ఆర్. ఎస్. ఎస్. నాయకునిరాక

కరీంనగరం, అక్టోబరు 9

తేది 6-10-64 ఉదయం అఖిల భారత రాష్ట్రీయ స్వయం సేవక సంఘ నాయకులు పూజ్య గురూజీ -గోల్వాల్కర్-గారు కరీంనగరం వచ్చిరి. సాయంత్రం తీరంబాజ్‌లో జరిగిన సమావేశంలో గురూజీ ఉపన్యసించిరి. వారిఉపన్యాసమునకు ముందు ధ్వజారోహణ రాష్ట్రీయ గీతాలాపన జరిగినది.పగలు పర్యోదయ కార్యకర్త లు శ్రీ బి. వెంకట రామారావుగారు గురూజీని కలుసుకొని మాట్లాడినారు.

సముద్రయానానికి అనువుగా ఇతర దేశాల ద్వారా ఉచిత ప్రయాణ అనుమతి

అలీన రాజ్యాల సహాయానికై 7 భూఖండరాజ్యాల అభ్యర్థన

కైరో, అక్టో 9

సముద్ర తీరమంటూలేని రాజ్యాలు తమకు సముద్రయానానికి అనువుగా సముద్రం చేరుకోడానికి ఇతర దేశాల ద్వారా ఉచిత ప్రయాణానుమతులు పొందడానికి సహాయపడాల్సి దిగా అలీన రాజ్యాల సమ్మేళనాన్ని అభ్యర్థిస్తున్నాయి. ఈ ఏడు రాజ్యాలు ఇవి: అఫ్‌గనిస్తాన్, లావోస్, నేపాల్, చాడ్, మాలి, ఉగాండా, గాంబియా,

ఐక్యరాజ్య సమితి పర్వ ప్రతినిధి సభ వచ్చే సంవత్సరం జరిగేప్పుడు ఈ సమస్య పరిశీలనకురానున్నది. ఆనందర్భంగా అలీనరాజ్యాలన్నీ తమను బలపర్చాలని ఈ రాజ్యాలు కోరుతున్నాయి.

అలీనరాజ్యాధిపతులఆర్థిక వ్యవహారాలకమిటీ తయారు చేసిన ఆర్థిక సమస్యల ప్రకటన ముసాయిదాకు ఈ సమస్యను కూడా చేర్చుతూ ఈ రాజ్యాలు సవరణ తెచ్చాయి.

షాంబే ఏథెన్స్ ప్రయాణం

కైరో, అక్టోబరు 9

కాంగో ప్రధాని షాంబే బెల్జియన్ సబేనా ఏర్‌లైన్స్‌కు చెందిన ఒక ప్రత్యేక విమానంలో ఈవేళ ఇక్కడి నుండి బయలుదేరి ఏథెన్సుకు వెళ్లాడు. ఈ విమానములో అతని వెంట కైరోకు వచ్చిన కాంగో ప్రతినిధివర్గ సభ్యులుకూడా తిరిగి వెళ్ళారు.

జపాన్‌కు చైనా ఇనుప ఖనిజం

నాణ్యముగా లేనందుకు జపాన్ ఉక్కుకర్మాగారాల అసంతృప్తి

టోకియో, అక్టోబరు 9

చైనా జపాన్‌కు ఎగుమతి చేసే ఇనుప ఖనిజం చాలా నాసిరకంగా ఉంటున్నదని జపాన్ ఉక్కుకర్మాగారాల వారు భావిస్తున్నారు. తగిన నాణ్యమైన ఇనుపరాయిని చైనా సరఫరా చేయలేకపోతున్నందువల్ల ఉభయదేశాల మధ్య జరుపబడుతున్న ఇనుపరాయి వాణిజ్యం తగ్గిఅవకాశం కన్పిస్తున్నది. జపాన్ ఇనుపరాయి అవసరాలకై భారతదేశంపైనే అధికంగా ఆధారపడటానికి నిర్ణయించుకోవచ్చని తెలుస్తున్నది.

2వ వారం

మినర్వా పిక్చర్స్:

సారంగ ధర

(కొత్త ప్రింటు) (తెలుగు)

కా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

సంగీతం: ఘంటసాల.

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 1-45, 5-45, 9-30

—టి. వి. రిలీజ్.

7 వ సంయుక్త వారం

ఫిల్మ్‌సిటీస్:

దూజ్-క-చాంద్

కా॥ అశోక్ కుమార్, భారత్ భూషణ్ బి. సరోజాదేవి, చంద్రశేఖర్ ఉల్లాస్, మురాద్, తివారి,

దర్శకత్వం: నితిన్ బోస్

సంగీతం: రోషన్

పాటలు: సాహిర్

నౌరంగ్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30: 9-30.

—విజయ రిలీజ్.



దీపక్-హైదరాబాదు

ఆటలు: 2-30, 6-00, 9-15

10వ వారం

ఎస్. డి. నారంగ్స్:

షహనాయి

(ఈస్టుమన్ కలర్)

కా॥ బిశ్వజిత్, రాజశ్రీ, జానీవాకర్, ప్రవీణ్ చౌదరి, రెహమాన్, నిరూపరాయ్, చాంద్ ఉస్మాని.

నిర్మాణం, మరియు దర్శకత్వం: ఎస్. డి. నారంగ్

సంగీతం: ర వి.

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

గుల్జార్-బారంగాబాద్

న్యూమదన్-గుల్బర్గా

మార్కండేయ-వరంగల్

ధనలక్ష్మి పిక్చర్ రిలీజ్.

నేటి రాత్రి

అన్నపూర్ణా పిక్చర్స్:

ఇద్దరుమిత్రులు

ప్రొడ్యూసర్: డి మధుసూధన్ రావు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

ప్యారడైజ్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

8వ సంయుక్త వారం:

ఉజ్జ్వల ప్రణయం, ఉద్వేగమయమైన ఆదర్శం, మధుర సంగీతం ముప్పిరిగొన్న సామాజిక గాథ



ప్రభాత్ హైదరాబాద్

అంజలి సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

రమేష్-నిజామాబాద్

రాజరాజేశ్వరి-వరంగల్

22వ సంయుక్త వారం:

విశాల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి:

అగ్గిపిడుగు

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య.

కా: ఎన్. టి రామారావు, కృష్ణకుమారి, నాగయ్య, ముక్కామల, రాజశ్రీ.

రాహత్ మహల్ ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

14-10-1964 నుండి:

విజయలక్ష్మి- అమీర్‌పేట్

6 వ వారం!

ప్రభాత్-నిజామాబాద్

2వ వారం

హాన్‌హాన్-రాయ్‌చూర్

—హర్షా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎన్. ఎ. టి. వారి:

గులేబకావళి కథ

(తెలుగు

కా॥ ఎన్. టి. రామారావు, జమున, ముక్కామల, గాజనాల.

సాగర్- హైదరాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—విజయ రిలీజ్.

నేటి రాత్రి

సాహసోపేతమైన వీరోచిత ఘట్టములు గల చిత్రం.

ఆర్. ఎం. ఆర్టు ప్రొడక్షన్స్:

ఆయా తూఫాన్

(పార్టీలి ఈస్టుమన్ కలర్)

AAYA TOOFAN

శా: దారాసింగ్, హెలెన్, అన్వర్, ఇందిర, మారుతి, జీవనకళ.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

అశోక్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.

స్టేట్ దీపక్
బారంగాబాద్ లాహూర్
మోహన్-నిజామాబాద్

ఇప్పుడు క్కిరిసిన థియేటర్లలో నడుస్తున్నది.

హబీబ్ మార్కండేయ
నాందేడ్ వరంగల్
హనుమాన్ న్యూ మదన్
రాయ్‌చూర్ గుల్బర్గా
మేజిస్టిక్ - జాల్నా

—జగత్ పిక్చర్స్ రిలీజ్

రాష్ట్రంలో తిండిగింజల కొరతే లేదట!

శ్రీ తిమ్మారెడ్డి ఉద్ఘాటన

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, అక్టోబరు 9

ఈమధ్య జోగిపేటలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డిగారు మట్లాడుతూ మన రాష్ట్రములో తిండిగింజల కొరత లేదని ప్రతిపక్షాలవారు గోరంతను కొండంతలుగా చేసి దానిని రాజకీయ సమస్యగా పెట్టుకొని అమాయకపు ప్రజలముందు బూటకము ప్రచారము చేసి వారు లాభపడాలని తాపత్రయ పడుచున్నారని వారు కట్టుకున్న గాలి మేడలు కూలిపోక తప్పవని ఈనాడు దేశ సమస్యలను తీర్చి ప్రజల అవసరాలను పూర్తిచేయగలిగిన సంస్థ కాంగ్రెసు ఒక్కటేయని ఆయన ఉద్ఘోషించారు.

ఈ సమావేశమునకు మెదకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు మరియు మెదకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగపతిరావు యం.యల్. సి. శ్రీఅయిరేని లింగయ్యగారు మాజీ జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ బాగారెడ్డిగారు మెదకు జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి మొదలగు వారు హాజరైనారు.

ముందల కాంగ్రెసు అధ్యక్షులు కార్యకర్తలు పర్వంచులు హాజరైన పెద్ద సమావేశములో ఇంకా ఇలా అన్నారు. స్వాతంత్ర్యము అనంతరం ప్రజలలో చైతన్యము కలిగి ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వము చేయుచున్న అనేక కార్యక్రమాలను సదుపయోగం చేసుకొని ముందుకు పోవుచున్నారని, దేశంలో అనేక మార్పు వచ్చింది. యింకా రానున్నది. గృహములు, విద్యాశాలలు, వైద్యశాలలు నిర్మించుకొని ఈనాడు పరికరాల ద్వారా వ్యవసాయమును కొనసాగించుకుంటున్నారు. సామాన్య రైతుగూడా ప్రభుత్వం చేయుచున్న ప్రణాళికలను అర్థం చేసుకుని చమటోడ్చి, కష్టపడి తమ పిల్లలకు విద్య నేర్పుకుంటున్నారు. ప్రజలలో శాంతిలేదు. సౌఖ్యంకొరకు, ఉజ్వలమైన భవిష్యత్తు గురించి ఉరూత బూగుచు, ఆతురత పడుచున్నారు. అలాముందుకు పోవటం సంతోషమే అయినామన మేలు, మన సౌఖ్యంతో పాటు 47 కోట్ల మందిని దృష్టిలో వుంచుకొని వారి సౌఖ్యము గూడా చూడాలని ఉద్బోధించిరి. కంట్రోలు ప్రకటించగానే సామాన్య కొనుగోలు దారుగూడ కొంత ధాన్యం ఖరీదు చేసుకున్నాడు. పెద్ద రైతులు విక్రయం చేయుట మానేసి నిల్వలు వుంచారని కొంతమంది వ్యాపారస్తులు స్వార్థానికి దిగి అధిక నిల్వలు వుంచుటతో ఈలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని వారు దేశక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని ముందుకు పోవాలని వారు తమ ఉపన్యాసములో కోరారు. ఇంతవరకు జరిగిన ఎన్నికల గురించి మాట్లాడుతూ కాంగ్రెసు వారి అజాగత్త, అనైక్యతవల్లనే కమ్యూనిస్టులు లాభపడ్డారని సమయానుకూలము ప్లేటుమార్చుటములో కమ్యూనిస్టులను మించిన పార్టీ యింకొకటిలేదని ముందుకు కాంగ్రెసుపార్టీ పటిష్ఠత గురించి గట్టి చర్యలు తీసుకోబడుచున్నవని కాంగ్రెసుకార్యకర్తలకు శిక్షణశిబిరాలు ఏర్పాటుచేసి శిక్షణయివ్వాలని ఆలోచిస్తున్నామని ఆయనఅన్నారు, ప్లానింగు గురించి మాట్లాడుతూ ప్లానింగువల్ల దేశము బాగుపడుతుందని అనుకోవటము పొరపాటని యింతవరకే భారత ప్రభుత్వమును హెచ్చరించారని ప్రాజెక్టులు తప్ప పంచాయతీలద్వారా సాధించేది శూన్యమని ఆయ గంభీరముగా చెప్పారు. మనదేశంను పరిపాలించటానికి వైశ్యవారు దండయాత్ర చేశారు. అయిన యిప్పటి కైనా కమ్యూనిస్టు మూకలనుండి ప్రమాదంపోలేదని మనము ఆప్రమత్తులమై వుండరాదని మనం సమైక్యతతో పని చేయాలని వక్కాణించిరి. మొన్న మన ప్రధానిగా లాల్ బహద్దర్ శాస్త్రి ఏకగ్రీవ ఎన్నిక మన దేశమునకేగాక విదేశాలకుగూడా చాల ఆశ్చర్యాన్ని కలిగించిందని అనగానే ప్రజలు కరతాళధ్వనులుచేశారు. వరదలకు గురిఅయిన ప్రాంతాలను వివరిస్తు ఈ సంఘటన హృదయవిదారకమని మన ప్రభుత్వం సహాయ్యము చేస్తుంది అయినా మనం ఉదతభక్తిగా విరాళాలు యివ్వాలని విజ్ఞప్తిచేశారు. మెదకుజిల్లా యం. యల్. సి. శ్రీ యన్. లక్ష్మారెడ్డిగారు విరాళాలు సేకరించగా అనుకోకుండా తలచిన కార్యక్రమము ప్రకారం రూ168-71 వసూలుచేసి మంత్రి తిమ్మారెడ్డికి అందచేశారు. ఈ సమావేశములో యం. యల్. సి. యస్. లక్ష్మారెడ్డిగూడా ప్రసంగించారు. శిసులుగంటిచంద్రయ్య ఆర్యధన్యవాదములతో సమావేశము ముగించనైనది.

.....

వైద్య సిబ్బంది సమ్మె తలంపు

హైదరాబాద్, అక్టో 9

పేస్కేళ్ళ రివిజన్, కరవుభృతి పెంపుదలను, చవుకదుకాణాల్ని కోరుతూ ఈ నెల 28 వ తేదీనుండి సమ్మె చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్య సిబ్బంది నిర్ణయించారు. ఈ సంస్థ ఐ ఎన్ టి.యు సి.కి అనుబంధించి ఉంది. ఈ సమ్మె నిర్వహణ నిమిత్తం 14 గురు సభ్యులుగల చర్యా సంఘం కూడా ఏర్పాటైంది.



హైదరాబాదు, సికింద్రాబాదులో బాలల విహారాటన, సోమరులుగా తిరగడాన్ని నిరోధించి, నిర్మూలించేందుకు ఉద్దేశించిన పథకానికి మల్లేపల్లిలో అక్టోబరు 8 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటిదృశ్యం. ఈ ఉత్సవానికి న్యాయశాఖమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ అప్రమత్తతా కమీషన్ అధికారాలు

అవినీతి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను సూచించడానికై శ్రీ కె. సంతానం అధ్యక్షతన నియమింపబడిన సంఘంచేసిన ముఖ్యసిఫార్సులను పురస్కరించుకొని భారత ప్రభుత్వం, 1964 ఫిబ్రవరిలో కేంద్ర విజిలెన్స్ కమీషనరు అధ్యక్షతన కేంద్ర విజిలెన్సు కమీషన్ను నెలకొల్పింది. అవినీతి నిరోధనకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోగల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, విజిలెన్స్ కమీషన్ను నెలకొల్పడంలో గల సమంజసత్వాన్ని, సాధ్యతమైన ప్రయోజనాలను కూడా పరిగణిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమీషన్ పేరిట విజిలెన్స్ కమీషనరుగా పూర్తి సమయంపనిచేసే అధికారి అధ్యక్షతన ఏకసభ్య కమీషన్ను నెలకొల్పడానికి నిశ్చయించింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎ. శేషాచలపతి, 1964 మేలో విజిలెన్స్ కమీషన్ కమీషనరుగా నియమించబడినారు.

ఈ కమీషను అధికారాలు, అధికార పరిధి తదితర అంశాలు యీక్రింద పేర్కొనబడినవి:- ఈ కమీషను అధికారాలు, విధులమేరకు ఇది ఏశాఖకు కూడా లోబడి ఉండదు. ఆంధ్రప్రదేశ్ పబ్లికు సర్వీసు కమీషనుకు ఉన్నటువంటిస్వతంత్రాధికారాలు దీనికికూడా ఉంటాయి.

విజిలెన్సు కమీషనరు మూడు సంవత్సరాల వరకుకానీ లేదా ఆయనకుర్రవ సంవత్సరాల వయస్సు వచ్చేవరకుకానీ ఏది ముందుజరిగితే అప్పటివరకు అధికారంలో ఉంటారు.

కమీషనుకు అప్పగించబడే బాధ్యతలు, విధుల సక్రమ నిర్వహణకు విజిలెన్సు కమీషనరు బాధ్యత వహిస్తారు. ఇంతేకాక ఆయనపరిపాలనలోనిజాయితీ, నిష్పక్షపాతంపరిపోషించబడడానికి సంబంధించిన సమస్త విషయాలలోనుసశాఖలకు సంస్థలకు సలహాలిస్తారు. సాధారణముగా కార్యకలాపాలను సమన్వయపరుస్తారు.

అధికారాలు, అధికార పరిధి

ఈ కమీషను అధికారాలు, విధులు దిగువ విధంగా ఉంటాయి:-

1. ఆఖ భారత సర్వీసులోవున్న ఉద్యోగిగానీవో ఎవరైనా ప్రభుత్వోద్యోగి, అవినీతికరముగా ప్రవర్తించినట్లు లేక అక్రమ ప్రయోజనానికై వ్యవహరించినట్లు అనుమానించబడిన లేక ఆరోపించబడిన ఏ వ్యవహారంలోనైనా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ అధికారి విచారణ జరపడానికి కోరే అంశాలను పరిశీలించే అధికారం యీ కమీషనుకు ఉంటుంది.

2. అ. ప్రభుత్వోద్యోగి తన అధికారాలను, అక్రమ పనులకుగానీ అవినీతి పనులకుగానీ వినియోగించినట్లు లేక అధికారాలను నిలువు చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మరియు.

ఆ. అవినీతి, అక్రమ ప్రవర్తన, న్యాయబుద్ధిలోపం ఇతర అక్రమ చర్యలు, చెడునడతలతో వ్యవహరించినట్లు ప్రభుత్వోద్యోగిపై ఫిర్యాదు వచ్చిన వాటిని విచారణ, దర్యాప్తు చేయించడం.

3. శాఖలు, సంస్థలలోని అవినీతి నిరోధక చర్యలను విజిలెన్సు కార్యక్రమాలపై సాధారణ పరిశీలన, పర్యవేక్షణ చేయడానికి వీలుగా విజిలెన్సు కమీషన్, అన్ని శాఖలు, సంస్థలనుంచి రిపోర్టులు, వివరణలు కోరడం.

4. అవసరమని భావించిన ఫిర్యాదులు, కేసులు, సమాచారాన్ని స్వయంగా తన అధీనంలోకి తీసుకుని -అ- రెగ్యులర్ కేసుగా రిజిస్టరు చేసుకుని దర్యాప్తు చేయాలని అవినీతి నిరోధకశాఖను కోరడం లేక-ఆ-ఫిర్యాదు, సమాచారం, లేక కేసును విచారణకై అవినీతి నిరోధకశాఖకు లేక సంబంధిత శాఖ, సంస్థలకు అప్పగించడం.

5. పైనతెల్పిన 4 -అ- లో ఉదాహరించిన కేసులోనూ, అవినీతి నిరోధకశాఖ విచారణ జరిపిన కేసులోనూ అంతిమ రిపోర్టును కమీషన్‌కుపంపాలి. ఆ రిపోర్టును, ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించి ఆయా శాఖ, సంస్థలు తగిన చర్యలు తీసుకునేదుకు కమీషన్ సలహా ఇస్తుంది.

6. ప్రాసిక్యూషన్ జరపాలని భావించిన సందర్భంలో అవినీతి నిరోధకశాఖ దర్యాప్తు జరిపిన అన్ని కేసుల అంతిమ రిపోర్టును ఆ శాఖ, కమీషన్ ద్వారా సాధారణ పరిపాలన శాఖకు పంపాలి.

7. అ. సంబంధితశాఖ,సంస్థలనుంచి అందిన వ్యాఖ్యను, కేసును కమీషన్ పరిశీలించి ప్రాసిక్యూషన్ మంజూరీ చేయడం అవసరమో కాదో అనే విషయంలో సాధారణ పరిపాలన శాఖకు సలహాఇస్తుంది. అతర్వాతఅవిధమైనఅధికారంఎవరికిదత్తంచేస్తున్నది తెల్పుతూ ఆ గవర్నరు మినహా ప్రాసిక్యూషన్ మంజూరు చేసే అర్హతగల అధికారి, అవినీతి నిరోధకశాఖ కోరిన ప్రాసిక్యూషన్ మంజూరీ ఇవ్వదలిచిన సందర్భంలో ఆ కేసును కమీషన్‌కు పంపుతారు కమీషన్ సలహాను పరిశీలించి అధికారి తదుపరి చర్య తీసుకుంటారు.

8. కమీషన్‌కు అనుబంధంగా ఉండే ట్రిబ్యునల్‌కు క్రమశిక్షణ ప్రాసీడింగ్సుకై ఏ కేసునైనా ట్రిబ్యునల్‌కు పంపే అధికారం కమీషన్‌కు ఉంది. ఇతే ప్రస్తుతం ఉన్న విధంగా నెలకు రు. 180లు లోపుగా జీతం ఉన్న ప్రభుత్వోద్యోగుల కేసులను సంబంధితశాఖలు విచారణ చేస్తాయి. రూ. 1,000లు అంతకు మించి జీతం ఉన్న ప్రభుత్వోద్యోగుల కేసులను కమీషన్ స్వయంగానే పరిశీలిస్తుంది.

9. కమీషన్‌కు నివేదింపబడిన అన్ని కేసులకూ సంబంధించిన క్రమశిక్షణ చర్యల విషయంలో ట్రిబ్యునల్ ఇచ్చే అంతిమ నివేదికను యీ కమీషన్ పరిశీలిస్తుంది. క్రమశిక్షణ చర్యలు తీసుకునే ఆయా అధికారులకుఆపైచర్యలు తీసుకొనే నిమిత్తం ఆయా కేసులకు సంబంధించిన రికార్డులను యీ కమీషను పంపిస్తుంది.

10. విచక్షణాధికారాలు సక్రమముగా సరియైన పద్ధతిలో అమలుపరచబడినట్లయితే ఆ ప్రభుత్వ సేవకునిపై తగు చర్య తీసుకోవలసిందిగా అతనికి సంబంధించిన శాఖకు, సంస్థకు యీ కమీషను సలహా ఇస్తుంది. అవినీతికి, దుష్ప్రవర్తనకు తావిచ్చే విధానాన్ని గాని లేదా ఆచరణనుగాని తగిన విధముగా మార్చుకోవలసిందిగాను లేదా ఒకానొక ప్రత్యేకమైన విధముగా మార్పు చేయవలసిందిగాను యీ కమీషను సలహా ఇవ్వవచ్చు.

11. పరిపాలనకుసంబంధించిన అన్ని శాఖల్లోనూ పరిపాలనలో సమైక్యతను పరిరక్షించే విషయానికి సంబంధించినంత వరకూ పరిపాలనా విధానాలను, వాటి ఆచరణల తీరును తగిన వ్యవధినిస్తూ పరిశీలించుమని యీ కమీషను తెలియపరచవచ్చు. ఆ విధమైన లెక్కలను, ఇతర సమాచారాన్ని అవసరాన్ని బట్టి యీ కమీషను సేకరించవచ్చు. తమ సిఫారసుల మీద తీసుకునే చర్యపై తగిన సమాచారాన్ని కూడా యీ కమీషను పొందవచ్చు.

తమ కార్యకలాపాలను గురించి, ముఖ్యంగా నిరాకరింపబడిన తమ సిఫారసులనుగురించి యీ కమీషను సాధారణ పరిపాలనశాఖ ద్వారా ప్రభుత్వానికి ఒక సాంవత్సరిక నివేదికను సమర్పిస్తుంది. ఆ నివేదికతో పాటు ఆ కమీషను చేసిన ఏ సిఫారసునైనా అంగీకరించక పోవడానికి గల కారణాలను తెలియపరుస్తూ ఒక మెమోరాండాన్ని కూడా సాధారణపరిపాలనశాఖఉభయ సభల ముందూ ఉంచుతుంది.

విజిలెన్స్ అధికారులు

ప్రతిసచివాలయంశాఖకుఒక్కొక్క ప్రధాన విజిలెన్స్ అధికారి, వాటికింద పనిచేసే, వాటికి అనుబంధంగా పనిచేసే అన్ని కార్యాలయాలలోనూ, ప్రభుత్వ సంస్థలలోనూ విజిలెన్స్ అధికారులు ఉంటారు. ప్రధాన విజిలెన్స్ అధికారి హోదా ప్రభుత్వ ఉపకార్యదర్శి హోదాకు తక్కువ కాకుండా ఉంటుంది. ఆయాశాఖల్లోని సీనియరు అధికారులనుండి విజిలెన్సు అధికారులు ఎన్నికచేయబడతారు. ఆయా ప్రభుత్వ సంస్థల అధిపతులు కమీషనుతో సంప్రదించినమీదట తమ సంస్థలలోని విజిలెన్సు అధికారుల హోదాను నిర్ణయిస్తారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రధాన విజిలెన్సు అధికారులు సంప్రదించినమీదట అనుబంధ కార్యాలయాలలోని విజిలెన్సు అధికారులు నియమింపబడతారు. కమీషను వ్యతిరేకించిన ఏ వ్యక్తిని కూడా ప్రధాన విజిలెన్సు అధికారిగా నియమించడం జరగదు.

ప్రధాన విజిలెన్స్ అధికారి ఇతర విజిలెన్స్ అధికారులూ కమీషనుకూ, ఆయాశాఖలకూమధ్య సంబంధకర్తలను కలిగించడంతోపాటు ఆయా శాఖల్లోని ప్రభుత్వ కార్యదర్శులకు, లేదా ప్రభుత్వ సంస్థల ప్రధానాధిపతులకూ, ఆయా శాఖల్లోని సంస్థలలోని అవినీతి,దుష్ప్రవర్తనను, అక్రమ చర్యలను నిరోధించడములో సహాయకారులుగా ఉంటారు.

జిల్లాకలెక్టర్లే తమ పరిధిల్లోని ప్రధాన విజిలెన్సు అధికారులు.

ఏ ఫిర్యాదునైనా సమాచారాన్నయినా లేదా ఏ కేసునైనా విచారణ జరిపించే నిమిత్తం అవినీతి నిరోధక శాఖకుగాని, లేదా జిల్లా స్థాయిలో వారికి సంబంధించినశాఖ అధికారికి గాని అప్పగించడం; అవినీతి నిరోధక శాఖ లేదా ఆయాశాఖలకు సంబంధించిన అధికారులు జరిపే పరిశోధనలు శీఘ్రతరంగా జరిగేటట్టు చూడడం; అవినీతికి, అక్రమచర్యలకు తావిచ్చే విషయాలను తొలగించే ఉద్దేశ్యంతో జిల్లా కార్యాలయాలలో ప్రస్తుతము ఉన్న విధానాలను పరిశీలించేటట్టు చూడడం-కలెక్టర్ల విధి.

ప్రధాన విజిలెన్స్ అధికారుల, విజిలెన్స్ అధికారుల పనులను మదింపు వేసే అధికారం విజిలెన్స్ కమీషనరుకు ఉంటుంది. అవినీతికి సంబంధించిన తప్పుడు సమాచారాన్ని వ్యక్తులనూ సమైక్యతలేని ప్రభుత్వ సేవకులనూ గూర్చి విచారణ జరిపే విషయంలో యీ కమీషను పూనుకుంటుంది.

దెవ్వూరు గ్రామంలో ఘర్షణ: 15 మంది అరెస్టు

హైదరాబాద్, అక్టో 9

కడప జిల్లా దెవ్వూరులో గత మంగళవారం రెండు వర్గాల వారు తుపాకులు మొదలగు ఆయుధాలతో ఘర్షణ పడగా 14 మంది కాయపడినారు. వీరిలో 8 మంది స్థితి ఆందోళనకరంగా ఉన్నది.

ఈ గ్రామంలో ఎ. రామకృష్ణయ్య మరియు యల్లయ్య వర్గాల మధ్య చాలాకాలంగా తగాదా కలదట. మంగళవారంనాడు ఈ రెండు వర్గాల వారు పోట్లాడుకొని ఇండ్లకప్పుల పైకి ఎక్కి రాళ్ళు విసురుకున్నారట. తుపాకులతో కాల్పుల జరుపుకున్నారు గూడా. ఈ సమాచారం అందగానే పోలీసువచ్చి పరిస్థితుల అదుపుచేసి 15 మందిని అరెస్టు చేశారు.

—....

మంత్రుల పర్యటన

రాష్ట్ర హోంశాఖా మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అక్టోబరు 12 వ తేదీన హైదరాబాదునుంచి రాజమండ్రి వెళ్ళి 14 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి టి ఎస్. సదాలక్ష్మి అక్టోబరు 13 వ తేదీన హైదరాబాదు నుంచి నల్గొండ వెళ్ళి స్థానిక సాంఘిక సంక్షేమ సంస్థలను సందర్శిస్తారు. తరువాత సూర్యాపేటకు వెళ్ళి సాంఘిక సంక్షేమ సంస్థలను తనిఖీ చేస్తారు. అక్టోబరు 14 వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి మరల అక్టోబరు 17 వ తేదీన రాజమండ్రికి వెళ్లుతారు. అచ్చట సాంఘిక సంక్షేమ సంస్థలను తనిఖీ చేస్తారు. మహిళామహాసభను ప్రారంభిస్తారు. అక్టోబరు 20 వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

ఒకే ఒక శాకాహారి!

కైరో;అక్టోబర్ 9

అలీన రాజ్యాల సభకుహాజరవుతున్నవివిధ దేశాల అధినేతలు మరియు ప్రతినిధిబృందాలకుఈ వారం ప్రసిడెంట్ నాసర్ ఇచ్చినవిందులో ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి ఒకరేశాకాహారి.

ఇతర అతిథులందరూ వారికి నచ్చిన వివిధవంటకాల భుజించగా శ్రీశాస్త్రి రెండుకాయ, దోసకాయకూరలనే తీసుకున్నారు. భారతప్రధానితను వంటకామే చేయించుకున్నారు.

....—....

పైపిస్టుపై పనపర్తి విద్యార్థుల దాడి

పనపర్తి, అక్టో 9

ఈనెల 8వ తేదీనాడు బహుళార్థ సాధకోన్నత పాఠశాల విద్యార్థులు దాదాపు రెండు వందల మంది స్థానిక పైపిస్టు కృష్ణయ్య అనువాతని యింటి పైకివెళ్ళి బాగాకొట్టారు.

స్థానిక రామాటాకీసు యాజమాన్యంపై లేబర్ ఇనస్పెక్టర్ రెండు కేసులు లేబర్ కార్యాలయం-హైదరాబాదు-లో వేశాడని, వాటిని ఉపసంహరించుకోవాల్సిందిగా టాకీసు మేనేజరు స్నేహితుడైన పైపిస్టును లేబర్ ఇనస్పెక్టర్ కోరాడని, అందుకాయన సమ్మతించకపోగా రామాటాకీసు మేనేజరు మరియు పైపిస్టు కలిసి లేబర్ ఇనస్పెక్టరుపైవి కనితో అతని యింటిలో నుండి ఒక విద్యార్థిని అనవసరంగా కొట్టారని, అందుపై విద్యార్థులు ఉద్రిక్తులై నాటి నుండి పైపిస్టుపై దాడి చేయిస్తున్నారని తెలియుచున్నది.

కలరావ్యాప్తివల్ల పాఠశాలకు 8వ తేదీ ఉదయం సెలవులు ప్రకటించగానే విద్యార్థులంతా కలిసి పైపిస్టుపై చేయి చేసికొన్నారు. అంతలోనే పోలీసువచ్చి మేనేజరు, పైపిస్టులకు స్టేషన్ హౌసులో రక్షణ కల్పించగా స్టేషన్ వైపుగూడ విద్యార్థులు వెళ్ళారట. సమయానికి ఉపాధ్యాయులు అచటికివెళ్ళి పరిస్థితులను అదుపులోకి తెచ్చారు.

ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయుని ప్రవర్తనగూర్చి స్థానిక వాయకులు మిక్కిలి విమర్శిస్తున్నారు.

మెదక్‌లో పాలిటెక్నిక్, కాలేజీ స్థాపన కృషి

మెదకు, అక్టో 9

మెదకు జిల్లాలో ఒక పాలిటెక్నికు, ఒక సైన్స్ కళాశాలను స్థాపించడానికి ప్రయత్నాలుసాగుతున్నాయి. ఇందుకై 8 లక్షల రూపాయలు కావాలనీ దాతలనుండి ఈ ధనాన్ని విరాళాలుగా సేకరించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయనీ కూడా కలెక్టరుఖాదరలీఖాన్ తెలియజేశారు. ఈ పాలిటెక్నికు, సైన్స్ కళాశాల స్థాపనకు అవసరమైన అన్ని సాంకేతిక సహాయాలనూ అందజేయడానికి సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు అంగీకరించినట్లు కూడా కలెక్టరు వివరించారు.

....—

రఘుపతి వెంకటరత్నం శత వార్షిక జయంతి

15న రాష్ట్రపతి అధ్యక్షతన సభ

హైదరాబాద్, అక్టో 9

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అధ్యక్షతన డాక్టర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు శత వార్షిక జయంత్యుత్సవం ఈ నెల 15 వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు "రవీంద్ర భారతి"లో జరుగుతుంది. ఆంధ్ర ముఖ్యమంత్రి, సాంస్కృతిక శాఖామాత్యులు ఉపన్యసిస్తారు. రజని. అసూయ, సీత బృందము గేయములు, కీర్తనలు పాడెదరు.

బుర్రకథ పై కంచికామకోటి పీఠాధిపతుల అభినందన

హైదరాబాదు, అక్టో 9

అనంతపురం జిల్లాపౌర సంబంధాల కార్యాలయానికి అనుబంధించివున్న బుర్రకథ దళం సెప్టెంబరు 23, 24వ తేదీల్లో కాంచీపురంలోని కంచిశామకోటి జగద్గురు శ్రీ శంకరాచార్యుల వారి సన్నిధిని రెండుసార్లు బుర్రకథ చెప్పారు.

మద్రాసులోని తృతీయ ఆగమశాస్త్ర జానపద కళా సమావేశం నిర్వాహకుల కోరిక పై యీ బృందాన్ని కంచికి పంపించడం జరిగింది. జగద్గురు శంకరాచార్యుల వారు యీ బుర్రకథను మిక్కిలి అభినందించారు.

రెండోసారి బుర్రకథను మఠంలో ఏర్పాటు చేశారు. ఈ దళంవారు భగవద్గీతను బుర్రకథ రూపంలో చెప్పారు. ఈ బుర్రకథ చాలా బాగున్నదనీ, స్వామీ వారు ఇతర భక్తులూ ఎంతగానో అభినందించారని జానపద కళా సమావేశ కార్యదర్శి తెలియజేశారు.

నేటినుండి: రీగల్ - హైదరాబాద్

యం. కె. ఎన్. ప్రొడక్షన్స్:

కలియుగ భీముడు (తెలుగు)

దర్శకత్వం: మహ్మద్ హుసేన్
సంగీతం: పామర్తి

రీగల్ -హైదరాబాద్ హై' అలంకార్ -సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

3 వ వారం

లక్ష్మి-వరంగల్ రామా-కొత్తగూడెం

—పూర్ణా రిలీజ్

విజయదశమి 15-10-64న గొప్ప విడుదల

మహాభారతంలో మహోన్నత చరిత్రుడు కవ్వడిని అతని ముగ్గురు ప్రణయరాణుల సమ్మోహనకర శృంగారాన్ని చిత్రించిన ఉత్తమ పౌరాణిక గాథ.

శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్ వారి:

బభ్రువాహన

(అర్జున బభ్రువాహన యుద్ధం) (తెలుగు)

శా: ఎన్. టి. రామారావు, శాంతారావు, రేలంగి, బాలయ్య, చలం, మిక్కిలినేని, సి. ఎస్. ఆర్, ముక్కామల, ఎస్. వరలక్ష్మి, రాజసులోచన, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి.

రచన, దర్శకత్వం: సముద్రాల. సంగీతం: పామర్తి.

నిర్మాత: సి. జగన్మోహనరావు బి. ఏ, బి. ఎల్.

సాగర్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

రామా వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మంమెట్ ప్రభాత్ నిజామాబాద్

—ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరికి

హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ చిరాగ్‌అలీ సందులో పడమర: లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, తూర్పు: నెం. 5-9-191, డా॥ సి. దాదాభాయ్ ఇల్లు, ఉత్తరం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, దక్షిణం: చిరాగ్‌అలీ సందు సిమెంట్‌రోడ్ల మధ్యనగల భవనం మున్సిపల్ నెం. 5-9-192ను సికింద్రాబాద్ నివాసి డాక్టర్ బి. ఎస్. సూర్తి నుండి కొనదలచి యున్నారు. కావున పైపేర్కొన్నట్టి ఆస్తికి ఎవరికయిన ఏ విధమైన హక్కు, ఆక్షేపణ, అభ్యంతరములు వున్నయెడల సరైన హక్కు పత్రములతో తమ ఆక్షేపణలను చీఫ్ అకౌంటెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్‌కు ప్రకటన తేదీనుండి 10 రోజులలోపు అందజేయవలెను. తేది యెడల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పై ఆస్తిని కొనుటకు ఏర్పాట్లు గావించి డా॥ బి. ఎస్. సూర్తితో అమ్మకం వ్యవహారం పూర్తిచేసుకోబడును. తరువాత ఏ విధమైన హక్కులు చెల్లనేరవు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

తేది 7-10-64. హైదరాబాద్-ఆం.ప్ర.

వరదల బీభత్సం

వరదలవల్ల నిరాశ్రయులైన మన సోదరులకు సహాయం చేయండి

మీరు తీసివేసిన వస్త్రములు, బ్లాంకెట్లు

మున్నగు వాటిని మా 14 బ్రాంచీలలో దేనికైన పంపండి

అట్టివాటిని రిపేరుచేసి పరిశుభ్రపరచి గుర్తింపబడిన ఏజన్సీద్వారా వారికి అందజేయగలము.

Fashions

ELECTRIC DRY-CLEANERS

(AA)

Edited Printed and Published by N. Narotham Reddy MA for the Golkonda Publications Ltd., Golkonda Printing Press Hyderabad. [A- P.]